TIMES OF VARTHA (27-09-2025)mA_times of varha main (13-2).qxd 9/27/2025 6:45 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ శనివారం, 27 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 60 పేజీలు 08 వెల : 6/-


## ఔషధాలపై 100% సుంకం

- ఔషధ దిగుమతులపై 100 శాతం సుంకం మోత
- కిచెన్ క్యాబినెట్లు, బాత్రూమ్ వ్యానిటీలపై 50 శాతం, ఫర్నిచర్పై 30 శాతం
- మన కంపెనీలపై ప్రభావం ఉండదంటున్న కంపెనీలు
- అక్టోబర్ 1 నుంచే అమల్లోకి వస్తాయని ప్రకటన



**వాషింగ్టన్ :** భారతీయ ఉత్పత్తులపై అదనంగా ఇప్పటికే 50 శాతం సుంకాలు విధించిన అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ తన సుంకాల డోస్ ను పెంచారు. ఆరోగ్యరంగానికి కీలకమైన ఫార్మస్యూటికల్స్ పై ఏకంగా 100 శా తం , కిచెన్ కేబినెట్ లు, బాత్ రూమ్ సామగ్రిపై 50 శాతం, సోఫాలు, కుర్చీల వంటి పరికరాలపై 30శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధిస్తామని ప్రెసిడెంట్ ట్రంప్ ప్రకటించారు. అక్టోబర్ 1 నుంచి ఈ అదనపు బాదుడు అమలులోకి వస్తుంది. గురువారం ట్రంప్ సోషల్ మీడియా వేదికలో చేసిన పోస్ట్ ల ప్రకారం ట్రంప్ ఆగస్టులో ప్రారంభించిన వాణిజ్య, దిగుమతి పన్నులతో సంతృప్తి చెందలేదని స్పష్టమైంది. అమెరికాలో ఆయా ఉత్పత్తుల తయారీని ప్రోత్సహించడం ద్వారా ప్రభుత్వ బడ్జెట్ లోటును తగ్గించడానికి సుంకాల ద్వారా వచ్చే మొత్తం తోడ్పడుతుందని ట్రంప్ భావిస్తున్నట్లు వ్యక్తమైంది.

## కాంగ్రెస్‌లో భగ్గుమన్న విభేదాలు?




- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ దూషణ పర్వం
- బంధుత్వం కోసం కాంగ్రెస్‌ని బలి చేయొద్దు?
- ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, యాదాద్రి డిసిసి అధ్యక్షుడు సంజీవరెడ్డిలు రాజకీయ వ్యభిచారం చేస్తున్నారంటూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తీవ్ర ఆరోపణలు
- కాంగ్రెస్ ద్రోహులు బీర్ల, అండేం అంటూ మీడియా సమావేశంలో దుమ్మెతి పోసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్
- పార్టీలో వాక్ స్వాతంత్రం అంటే బహిరంగంగా ఒక్కరికి ఒకరుదూషించుకోవడమా? క్యాంపులో 250 పాల చైర్మన్లు
- నోరు పారేసుకున్న తుంగతుర్తిఎమ్మెల్యే .., ప్రవీణ్ రెడ్డి అవుట్?

## 42 శాతం బీసీ రిజర్వేషన్లపై జీవో జారీ

- ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసిన రాష్ట్రఎన్నికల సంఘం
- నేడో, రేపో నోటిఫికేషన్
- నేడు సీఎస్‌తో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులతో ఎన్నికల సమావేశం
- జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ పదవులకు రిజర్వేషన్లు ఖరారు



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తంచేసింది. సుదీర్ఘకాలంగా ఈ ఎన్నికలపై డోలాయమానంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఎన్నికలకు వెళ్లాలనే నిర్ణయించింది. దానికి అనుగుణంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జీవో విడుదల చేసింది. దీనితో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ఓటర్ల జాబితాలు మొదలు అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. ఎన్నికల నిర్వహణపై కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా సమాచారం ఇచ్చింది. బీసీ రిజర్వేషన్లపై జీవో నెంబర్ 09ని ప్రభుత్వ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాశ్ విడుదల చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో శాంతిభద్రతలపై సమీక్షించేందుకు డీజీపీతో రాష్ట్ర ఎన్నికల సంఘం భేటీ అయ్యింది. మరోవైపు క్షేత్రస్థాయిలో అధికారులకు శిక్షణా కార్యక్రమాలు పూర్తయ్యాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డి(6), ఆర్టికల్ 243 టి(6) ప్రకారం సీట్ల రిజర్వేషన్ కోసం నిబంధనలు రూపొందించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కేటాయింపు విషయంలో రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ బుసాని వెంకటేశ్వరరావు ప్రత్యేక కమిషన్, తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 2024లో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల(ఎస్ఈఈఈపీసీ) సర్వేలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో బీసీల జనాభా 56.33 శాతంతో పోలిస్తే రిజర్వేషన్లు తక్కువగా ఉన్నాయని ఎత్తిచూపుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కనీసం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని వన్‌మెన్ కమిషన్ నివేదిక సమర్పించిన విషయాన్ని ప్రస్తావిం చారు. బీసీ జనాభాకు తగ్గట్టుగా రాజకీయ ప్రాతినిధ్యం లేనందున వారి సంక్షేమం, అభివృద్ధి కోణంలో స్థానిక సంస్థల్లో ప్రస్తుత రిజర్వేషన్ స్థాయిని 42 శాతానికి పెంచాలని కమిషన్ చేసిన సిఫారసును రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందని పేర్కొన్నారు. "తెలంగాణ వెనుకబడిన తరగతులు (గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో సీట్ల రిజర్వేషన్లు) బిల్లు, 2025 (ఎల్.ఎ.బిల్. నం.04 ఆఫ్ 2025)"ను అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీ, శాసనమండలిలో ఏకగ్రీవంగా ఆమోదించాయ ని ప్రస్తావించారు. జీవోకు అనుగుణంగా నడుచుకోవాల ని ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను 2011 జనాభా లెక్కల ప్రకారం, బీసీ రిజర్వేషన్లను ఎస్ఈఈఈపీసీ–2024 ప్రకారం ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రాథమికంగా ఖరారు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లలోనూ మహిళలకు 50 శాతం సీట్లు కేటాయించారు.

మిగతా 8లో..

## "ఐలమ్మ ఈ తరం మహిళలకు ఆదర్శం"




## రాష్ట్ర కొత్త డీజీపీ శివధర్‌రెడ్డి

**అక్టోబర్ 1న బాధ్యతల స్వీకరణ**



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**
తెలంగాణ పోలీస్ డైరెక్టర్ జనరల్(డీజీపీ)గా రాష్ట్ర నిఘా విభాగం డీజీపీ బత్తుల శివధర్‌రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం రాత్రి ఆదేశాలు జారీ చేసింది. సాంకేతికంగా ఆయనకు పోలీస్‌కోఆర్డినేషన్, డీజీపీ (ఫుల్ అడిషనల్ చార్జ్)గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నుంచి శివధర్‌రెడ్డి ఉత్తర్వులను సచివాలయంలో అందుకున్నారు. ఆయనకు పోలీస్ శాఖలో అపార అనుభవంతో పాటు చిత్తశుద్ధి, నిజాయితీ, సమర్థుడైన ఐపీఎస్ అధికారిగా పేరున్నది. శివధర్‌రెడ్డి 1994లో ఐపీఎస్ సర్వీసుకు ఎంపికయ్యారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలిఖాన్ గ్రామంలో జన్మించిన శివధర్‌రెడ్డి హైదరాబాద్‌లోనే ఎల్ఎల్‌బీ వరకు విద్యాభ్యాసం చేశారు. కొంత కాలం పాటు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. తర్వాత సివిల్ సర్వీస్ పరీక్ష రాసిన శివధర్‌రెడ్డి ఐపీఎస్ అధికారిగా పోలీస్ శాఖకు ఎంపికయ్యారు. మొదట విశాఖ జిల్లా అనకాపల్లి, చింతపల్లి ఏఎస్పీగా పోలీసు శాఖలో విధులను ప్రారంభించిన ఆయన తర్వాత గ్రేహౌండ్స్ ఏఎస్పీగా, అనంతరం నెల్లూరు, గుంటూరు, నల్లగొండ, శ్రీకాకుళం జిల్లాల ఎస్పీగా, హైదరాబాద్ నగర ట్రాఫిక్ డీసీపీగా, దక్షిణ మండలం డీసీపీగా విధులను నిర్వహించి సమర్థుడైన అధికారిగా పేరు పొందారు. ఆ తర్వాత ఇంటర్నేషనల్ టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యాన కొసావో శాంతి పరిరక్షక దళంలో పని చేసిన ఆయన.. ఆ తర్వాత యాంటీ నక్సలైట్ నిఘా విభాగం (ఎస్ఐబీ) డీఐజీగా విధి నిర్వహణ సాగించారు. అనంతరం ఏసీబీ డైరెక్టర్‌గా పని చేసిన ఆయన 2012 నుంచి 2014 వరకు వైజాగ్ కమిషనర్‌గా విధులు నిర్వర్తించారు. 2014 జూన్ 2న తెలంగాణ కొత్త రాష్ట్రంగా అవతరించాక రాష్ట్ర తొలి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఆయన నియమితులయ్యారు. ఈ సమయంలోనే గ్యాంగ్‌స్టర్ నయీమ్ ఎన్‌కౌంటర్ జరిగింది. అనంతరం కొద్ది రోజుల తర్వాత కొన్ని కారణాలతో ప్రభుత్వం ఆయనను అక్కడి నుంచి ఆకస్మికంగా బదిలీ చేసింది. తెలంగాణకు బలమైన మద్దతుదారుడిగా పేరు పొందిన శివధర్‌రెడ్డిని ప్రభుత్వం ఆకస్మికంగా బదిలీ చేయటం ఆ సమయంలో చర్చనీయాంశంగా మారింది. ఆ తర్వాత రైల్వే, రోడ్డు భద్రత విభాగం ఐజీగా నియమితులయ్యారు. అక్కడి నుంచి డీజీపీ కార్యాలయంలో కోఆర్డినేషన్ ఐజీ, అదనపు డీజీగా దాదాపు ఎనిమిదేండ్ల పాటు పని చేసిన ఆయన.. 2023లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్‌గా తిరిగి నియమితులయ్యారు. అక్కడే డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హోదాకు పదోన్నతి పొందిన శివధర్‌రెడ్డి.. తాజాగా రాష్ట్ర పోలీస్ బాస్ డీజీపీగా నియమితులయ్యారు. వివిధ హోదాల్లో ఆయన పని చేస్తూ ముఖ్యంగా సీపీఐ(మావోయిస్టు)

## నన్ను అరెస్టు చేస్తారా? చేసుకోండి!

- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటా
- 280 ఎకరాల మెట్రో భూములపై రేవంత్ కన్ను
- అందుకే కక్ష గట్టి ఎల్‌అండ్‌టీని పంపించేస్తున్నారు:కేటీఆర్



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**
"నన్ను అరెస్టు చేస్తారని కాంగ్రెస్ నేతలు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. రేవంత్‌రెడ్డి పైశాచిక ఆనందం కోసం తనను అరెస్టు చేస్తామంటే.. చేసుకోండి! నేను నిజాయితీకి కట్టుబడి ఉన్నా. అరెస్టులకు భయపడేది లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం నన్ను అరెస్టు చేసినా.. ప్రజల పక్షాన నిలదీస్తూనే ఉంటా. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకూ వెటాండుతుంటా" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ మెట్రో నిర్వహణ కోసం ఎల్‌అండ్‌టీకి కేటాయించిన 280ఎకరాల భూములపై సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన సన్నిహితుల కన్ను పడిందని, అందుకే కక్ష గట్టి ఆ సంస్థను వెళ్లగొడుతున్నారని ఆరోపించారు. ప్రజలపై మరో రూ.15వేల కోట్ల అప్పును రుద్దాలని చూస్తున్నారన్నారు. మేడిగడ్డ విషయంలో బీఆర్ఎసను బద్నాం చేసే అవకాశం ఇవ్వకుండా, తామే మరమ్మతులు చేస్తామని ఎల్‌అండ్‌టీ ముందుకు రావడం వల్లే.. సీఎం ఆ సంస్థపై కక్ష గట్టారని విమర్శించారు. ఎల్‌అండ్‌టీకి అర్హత లేదని చెప్పి నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకం టెండర్‌ను తన అనుచరుడైన బాంబులేటి శ్రీనివాసరెడ్డి సంస్థకు కట్టబెట్టారని ధ్వజమెత్తారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
27-09-2025
2

## అమ్మవారి ఆశీస్సులతో సుఖశాంతులతో ఉండాలి

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."**



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

దేవీశరన్నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా అల్లాపూర్ డివిజన్ లోని పర్వత్ నగర్, రామా రావు నగర్, న్యూ రామారావు నగర్, గణేష్ నగర్ లలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకన్న, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహా యాదవ్, గిరిధర్, రాజశేఖర్ రెడ్డి, శ్రీ నవ దుర్గా అసోసియేషన్ కమిటీల ఆహ్వానాల మేరకు పలు మండపాలలో ప్రతిష్ఠించిన దుర్గమాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని సత్యం శ్రీరంగం చేతులమీదుగా ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. కులమతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ప్రజల ఐక్యతను చాటి చెప్తుతుందన్నారు. లోకశాంతి కోసం దేవి శరన్నవరాత్రులలో తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలుగా అమ్మను పూజించి ఆరాధిస్తారన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సంతోషంగా, ఆరోగ్యాంగా, ఐశ్వర్యంతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, మహిళా అధ్యక్షురాలు భారతమ్మ, మస్తాన్ రెడ్డి, రవి ముదిరాజ్, సతీష్ రెడ్డి, శర్మ, సత్యం, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటర్ విద్య అభివృద్ధి కొరకు తల్లిదండ్రులతో ముఖాముఖి

**ప్రభుత్వ కళాశాల లో విద్యార్థులు చేరి ప్రభుత్వం ద్వారా అనేక పథకాలు, రాయితీలు, ప్రోత్సాహకాలు పొందాలి.. ప్రిన్సిపాల్ సదానందం**

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో, తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశం కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల లో విద్యార్థులు అధిక సంఖ్యలో చేరి ప్రభుత్వం అందించే అనేక పథకాలు, రాయితీలు, ప్రోత్సాహకాలు పొందాలని సూచించారు. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వ కళాశాలలో చదివే పేద విద్యార్థులకు ఇంకా ఎలాంటి సహాయం అందించాలో తెలుసుకోవడం. ఒక దృఢ సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో తల్లిదండ్రులు కూడా భాగస్వాములు అయినప్పుడే మీ పిల్లలు భవిష్యత్ బంగారు మయమవుతుంది





అని, లక్షలు ఖర్చు పెట్టినా రాని మార్కులు మన కళాశాలలో చదువుతే మార్కుల తో పాటు , భవిష్యత్ లో ఉన్నత చదువులు ఉచితంగా చదువుకునే అవకాశం ఉందని, దానికొరకు తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ తీసుకోవాలని, ఇంకా తగు సలహాలు, సూచనలు ఇస్తే వాటిని నివేదిక రూపంలో ప్రభుత్వానికి అందచేస్తామని తద్వారా మనపిల్లలకు మంచి అవకాశాలు వస్తాయని తెలియచేసారు. ఈ సమా వేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ వారికి ఉన్న ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఈ కళాశాలలో చేర్పించే టప్పుడు భయపడ్డామని కానీ ఇప్పుడు చాలా సంతోషంగా ఉన్నామని తెలియజేస్తూ, ప్రైవేట్ కళాశాల కంటే ఈ కళాశాలలో అనేక సౌకర్యాలు ఉన్నాయని, ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం, పరీక్ష ఫీజు మినహాయింపు, నోట్ బుక్స్ అందచేయడం, ఎంసెట్ కోసం ట్యాబ్స్ అందచేయడం, ఒకేషనల్ కోర్సులకు అవసరమైన కంప్యూటర్స్ అందచేయ వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ జిల్లా అధ్యక్షులు మైస నాగయ్య ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ స్వాతి కుమార్ స్టూడెంట్ కౌన్సిలర్ శ్రీను,అధ్యాపక బృందం పర్వీన్ బేగం, సాదిక్ అలీ, చొప్పరి శ్రీనివాస్ ,రవికిరణ్, సురేందర్, రియాజ్, నవీన్ కుమార్ ,కిరణ్ కుమార్ స్వరూప, సృజన, సరిత, స్వాతి రాణి, శ్రావణ్ కుమార్, పూర్ణిమ,రవి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్

**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ ఆదేశాల మేరకు బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు అధ్యాపకుల సమావేశం నిర్వహించారు రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో జరిగిన ఈ మెగా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో అత్యధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు హాజరై విజయవంతం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ నళిని అధ్యక్షతన




జరిగిన ఈ సమావేశానికి బోనకల్ మండల ఎస్సై పొదిలి వెంకన్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి ఏపిపిసి చైర్మన్ యార్లగడ్డ శాంతమ్మ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ నళిని శ్రీ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, విద్యారంగానికి ఇస్తున్న ప్రాముఖ్యతను ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వారు అందిస్తున్న సదుపాయాలను, తల్లిదండ్రులకు వివరించారు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న తోడ్పాటుతో ఇంటర్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మౌలిక సదుపాయాలకు రిపేర్లకు అందించిన నిధులు గురించి, తరగతి గదులలో సీసీ కెమెరాలను అమర్చడం దానిని పర్యవేక్షించడం కొరకు ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ గురించి తద్వారా కళాశాలలో జరుగుతున్న కార్యక్రమాలను నిరంతర పర్యవేక్షణ ద్వారా మెరుగుపరచవచ్చని తెలిపారు అదే విధంగా ఇంటర్ విద్యార్థులకు సిబ్బందికి అమలులోకి తెచ్చిన ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు నమోదు చేయడం వలన హాజరు శాతం పెరిగిందని పీడబ్ల్యూ /ఖాన్ అకాడమి లతో చేసుకున్న ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఐఐటి జేఈఈ/ ఎప్ సెట్ /నీట్ తదితర పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ మరియు ఇంటర్ బోర్డు అందిస్తున్న ఈ సౌకర్యాలను తల్లిదండ్రులు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ విధమైన పేరెంట్ టీచర్ మీటింగ్స్ ద్వారా తల్లిదండ్రుల భాగస్వామ్యం పిల్లల విద్యలో మెరుగుపడుతుంది అని అన్నారు. బోనకల్ మండల ఎస్సై పొదిల వెంకన్న మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకు దూరం చేయొద్దని వారి ప్రవర్తనను గమనించమని చక్కగా చదువుకోవడానికి అవసరమైన పరిస్థితులను తల్లిదండ్రులు ఇంటి వద్ద కల్పించాలని సూచించారు ప్రమాదం తెచ్చుకోవద్దన్నారు రాష్ట్ర ప్రభుత్వం కళాశాల సిబ్బంది విద్యార్థులకు కోసం శ్రమిస్తున్నారు తల్లిదండ్రులు వారికి సహకారం అందించి తోడ్పడాలని సూచించారు ప్రతిరోజు కొంత సమయం తమ పిల్లల కోసం కేటాయించాలని కోరారు. బోనకల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని వారికి ఒత్తిడి ఎదురైతే సంప్రదించాల్సిన టెలిమానస్ నెంబర్ గురించి అవగాహన కల్పించారు. ఆరోగ్యపరంగా పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఏపి పీసీ చైర్మన్ యార్లగడ్డ శాంతమ్మ మాట్లాడుతూ తను ఈ కళాశాల పూర్వ విద్యార్థిని, అని తల్లిదండ్రులు తరచుగా కళాశాలకు వచ్చి తమ పిల్లల పురోగతిని తెలుసుకోవాలని అన్నారు .మన బోనకల్ కళాశాలకు ఏ ప్రైవేట్ కళాశాలకు తీసిపోని విధంగా మేటి ర్యాంకులు వచ్చాయని .అడ్మిషన్స్ పెంచడం ద్వారా కళాశాల బలోపేతం అవుతుందని తల్లిదండ్రులకు వివరించారు ఈ కళాశాలలో చదివిన అనేక మంది ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ప్రసంగిస్తూ తల్లిదండ్రులు తమ పిల్లలను కళాశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేటట్లు చూడాలని సాయంత్ర సమయంలో ఏ విధంగా వారితో మాట్లాడాలో వారు ఎలా చదువుతున్నారని గమనించాలని సూచనలు చేశారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలు మొదటి సంవత్సరంలో ఎలా ఉన్నారు తర్వాత ప్రిన్సిపల్ , అధ్యాపకులు సూచనల ద్వారా మంచి మార్కులు విద్యార్థులకు ప్రవర్తనలో మార్పులు తీసుకొచ్చారని వాట్సాప్ గ్రూపుల ద్వారా పిల్లలకు ఎలాంటి హెూంవర్క్ ఇస్తున్నారు తల్లిదండ్రులకు తెలిసే విధంగా చేయమని సలహాలు సూచనలు ఇచ్చారు. పెద్ద ఎత్తున హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపల్ సిబ్బంది ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాలలో చిట్యాల ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా కళాశాలలో బతకమ్మ సంబరాలను ఆట పాటలతో కళాశాల సిబ్బంది విద్యార్థులు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు, అధ్యాపకులు ఎ.రాజేంద్ర కుమార్ , పి.లక్ష్మీకాంతం, డి. పద్మావతి, వి. రామకృష్ణ, యం. రమేష్, యస్. రాజేంద్ర, జి. ప్రియ కుమార్ రెడ్డ, ఏ యూఎం కృష్ణ, కె. శాంతి ప్రియ, యు డి సీ మదర్, జస్వంత్, బుజ్జమ్మ, అరుణ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐలమ్మ130వ జయంతి వేడుకలు..

**నివాళులు అర్పించిన రాజేశ్వరరావు..**

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



కూకట్ పల్లీ రజక సంఘం ఆధ్వర్యంలో తూర్పు కమాన్ వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో వారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని వారి విగ్రహానికి పూలమాల నుంచి ఘన నివాళులు అర్పించారు, వారి ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమంలో పాల్గొన్నందుకు రాజేశ్వరరావు కి కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి. ఆమె బలిదానం ప్రతి తరానికి మార్గదర్శకం. నేడు తెలంగాణ సమాజం స్త్రీ శక్తి, ధైర్యం, సమానత్వం, న్యాయం కోసం కదిలే ప్రతి క్షణంలో చాకలి ఐలమ్మ జ్ఞాపకం ఉజ్వలంగా నిలిచిపోతుందనీ అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు..

**ప్రత్యేక పూజలు చేసిన బండి రమేష్..**

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా ఉత్సవాలు నిర్వహించుకుంటామని టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి కూకట్పల్లి కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. అల్లాపూర్ డివిజన్ పర్వత నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుంకన్న ఆహ్వానం మేరకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కనకదుర్గమ్మ విగ్రహాన్ని బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గోపిశెట్టి రాఘవేందర్ ,సతీష్ గౌడ్, సుధాకర్, తూము సంతోష్, పల్లపు వేణు, శివ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజులు భారీ వర్షాలు ప్రజలు జాగ్రత్తగా ఉండండి

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**



జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ, రాబోయే మూడు రోజులు ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. వర్షాల ప్రభావం వల్ల వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ 24 గంటలు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలకు సిద్ధంగా ఉందని, స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, వైద్య శాఖలతో సమన్వయం చేసుకుంటూ తక్షణ చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించినట్టు ఎస్పీ గారు తెలిపారు. గ్రామాల్లో గస్తీ పోలీసులు సిద్ధంగా ఉన్నారని, ఎప్పటికప్పుడు పరిస్థితులను ప్రజలకు తెలియజేస్తారన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

## పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సేవలందిస్తున్న వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ..



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో స్థాపితమైన వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ, తమ మొదటి వార్షికోత్సవాన్ని జీడిమెట్లలో నిర్వహించింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కె. రామారావు, ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కుటుంబ సభ్యులు, డైరెక్టర్లు, శ్రేయోభిలాషులు, డిపాజిట్ దారులు, రుణగ్రహీతలు, సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు మూడు శాఖల ద్వారా 10 కోట్ల రూపాయల సేవలు అందించామని, సుమారు 3,000 కుటుంబాలకు మద్దతు కల్పించామని తెలిపారు. స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, రానున్న కాలంలో మరిన్ని జిల్లాల్లో బ్రాంచులు ఏర్పాటు చేసి సేవల విస్తరణ లక్ష్యంగా పని చేస్తున్నామని వివరించారు. మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగేశ్వరరావు మాట్లాడుతూ..వ్యాపారులు, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అనేక పథకాలు అందిస్తున్నామన్నారు. డిపాజిట్లు, లోన్లతో పాటు మెడికల్ క్యాంపులు, రుణగ్రహీతల కోసం ఇన్సూరెన్స్ పథకాలు ప్రారంభించామని వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇండియన్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్. రామకృష్ణ, వి.వి. రమణ రావు, డా. శ్రీనివాస్, డా. ఉమా గౌరీ, డా. మల్లికార్జునరావు, సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. మహాదేవ్ సేవా ట్రస్ట్ కొంపల్లి ప్రతినిధులు హాజరై, నిర్వాహకులను సన్మానించారు...





## జేఎన్ టి యూహెచ్ యూనివర్సిటీలో పురుషుల కబడ్డీ సౌత్ జోన్ జట్టు ఎంపిక

**ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు..**



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

జేఎన్ టి యూహెచ్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో సౌత్ జోన్ కబడ్డీ పురుషుల జట్టు ఎంపిక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేఎన్ టి యూహెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచిస్తూ, క్రీడలు శరీరానికి ఉల్లాసాన్ని, మనసుకు ఉత్సాహాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. క్రీడాకారులు జేఎన్ టి యూహెచ్ తరఫున పాల్గొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్, అసిస్టెంట్ ప్రొఫెసర్ (సి) డాక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ట్రయల్స్‌లో వివిధ కళాశాలలకు చెందిన 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. జట్టు ఎంపిక కోసం చీఫ్ సెలెక్టర్‌గా ఎన్ ఐ ఎస్ కోచ్ డాక్టర్ నరసింహ యాదవ్ బాధ్యతలు నిర్వహించారు. ఇదిగో మీ వార్తను లిలిఅక్షర దోషాలు లేకుండా, ఈనాడు స్టైల్‌లోలిలి మార్చి ఇస్తున్నాను:

## ఎబిలిటీ ఫెస్ట్-2025 సందర్భంగా ఉచిత మెగా హెల్త్ క్యాంపు

**టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్‌పల్లి**



డిసబ్లెడ్ రైట్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఎబిలిటీ ఫెస్ట్-2025 సందర్భంగా ఉచిత మెగా హెల్త్ క్యాంపును సికింద్రాబాద్‌లోని నీఇపిడ్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 9 సంవత్సరాల నుంచి 80 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న 586 మంది దివ్యాంగులను పరీక్షించారు. డైరెక్టర్ మేజర్ డాక్టర్ రామ్‌కుమార్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, కొల్లి నాగేశ్వర్, ధనుంజయ, దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాందేవ్ రావు హాస్పిటల్ కన్సల్టెంట్లు, డీఎంఓలు, నర్సులు, ఫార్మసీ సిబ్బంది, ల్యాబ్, డెంటల్ విభాగాలు దివ్యాంగుల పరీక్షలు నిర్వహించాయి. 'ఈ క్యాంపు చేయడం చాలా ఆనందంగా ఉంది అని హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ అన్నారు. దివ్యాంగులకు మరిన్ని సేవలు అందించాలనే సంకల్పం వ్యక్తం చేశారు. విక్రందేవ్‌రావు, మీరా రావు, అపర్ణ రావు, ప్రశాంత్ రెడ్డి తదితరులు ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ మెగా హెల్త్ క్యాంపు లిలిసీఈఓ డాక్టర్ ఎన్. యోబులిలి పర్యవేక్షణలో జరిగింది. ఇందులో డాక్టర్ మని, డాక్టర్ అక్షిత, డాక్టర్ అయేషా, డాక్టర్ ప్రసన్న, ఎం. కల్పన, శ్రవణ్ రెడ్డి, భావన, రుక్మాల్ రూప, భాగ్య, సృజన, ఠాగూర్‌తో పాటు నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
27-09-2025


# వనదుర్గ అమ్మవారి ఆశీస్సులతో మెదక్ జిల్లా సుభిక్షంగా ఉంది

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



టైమ్స్ అఫ్ వార్త– మెదక్ జిల్లా ప్రతినిధి
తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధి గాంచిన పుణ్యం క్షేత్రం ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి ఆలయం కలెక్టర్ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి సేవలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి నిర్వాహకులు, అర్చకులుఏడుపాయల కనక దుర్గ భవాని అమ్మవారి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ కమిటీ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ వనదుర్గ భవాని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందించి అమ్మవారి ఆశీర్వాదం కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడుపాయల వనదుర్గ భవాని మాత అమ్మవారి ఆలయంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని , భక్తులకు ఎటువంటి అవసకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో దర్శనానికి విచ్చేస్తున్నారన్నారు. భారీ వర్షాలు వరదలు తాకిడి వలన ఆలయ గర్భగుడి వరద తాకిడి లోనే ఉందని ఉత్సవ విగ్రహాలకే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. తొమ్మిది రోజులు అమ్మవారు వివిధ అవతారాలు భక్తులకు దర్శనమిస్తారని భక్తులు కోరికలు అమ్మవారి మొరపెట్టుకుంటారన్నారు అధిక వర్షాలు వరదల వలన వరద ఉధృతి భాగ ప్రవహిస్తుందని భక్తులు ఎవరు అత్యుత్సాహం ప్రదర్శించి నీటి ప్రవాహానికి దగ్గరగా వెళ్లి అపాయాలకు గురి కావద్దని సూచించారు. పోలీస్, ఎం డోమెంట్ రెవిన్యూ పంచాయతీరాజ్ అన్ని శాఖల సలహాలు సూచనలు పాటిస్తూ భక్తులందరూ సురక్షితంగా ఉండా ని ఆకాంక్షించారు. మరొకసారి రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లాలో ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## వీరనారి చాకలి ఐలమ్మ చరిత్ర భావితరాలకు స్ఫూర్తిదాయకం

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



టైమ్స్ అఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి
జిల్లా కేంద్రంలో వెల్కం బోర్డు ఆవరణలో, కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి 130 వ జయంతి వేడుకలను మెదక్ వెల్కం బోర్డు , కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు..వివిధ రజక సంఘాల నాయకులతో కలిసి మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ఉన్న మహనీయుల జయంతులను ప్రభుత్వం వైభవంగా నిర్వహిస్తుందని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా చాకలి ఐలమ్మ ను స్మరించుకున్నామని గుర్తు చేశారు. నిజాం కు, జమీందారులకు, జాగిర్దారులకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేకంగా ఆమె పోరాటం చేసిందని గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, వివిధ రజక సంఘ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ సిబ్బందికి రెయిన్ కోట్స్ పంపిణీ

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి



జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూం గార్డుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని డి.జి.పి. కార్యాలయం నుండి పంపిన రెయిన్ కోట్స్ ను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ˆన కార్యాలయంలో హెూం గార్డ్ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెూమ్ గార్డ్స్ కూడా పోలీస్ శాఖలో అంతర్గత భాగమని, పోలీసు సిబ్బందితోపాటు ఎల్లప్పుడూ ప్రజాసేవలో ముందుంటున్నారని పేర్కొన్నారు. వర్షాకాలంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వర్తించేందుకు రెయిన్ కోట్స్ అందజేస్తున్నామని తెలిపారు. క్లిష్ట పరిస్థితులలో కూడా హెూమ్ గార్డ్స్ బందోబస్తు విధుల్లో ఎంతో సమర్థవంతంగా సేవలందిస్తున్నారని ప్రశంసించారు. అలాగే హెూం గార్డ్స్ అధికారులు, సిబ్బంది ఎవరైనా సమస్యలు ఎదుర్కొంటే నేరుగా తనను సంప్రదించవచ్చని, పోలీస్ శాఖ సిబ్బందికోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని ఎస్పీ చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ , ఏఆర్ డీఎస్పీ శ్రీ రంగ నాయక్ , ఆర్ఐ శైలేందర్ , ఆర్ఎస్ఐ నరేష్ , హెూం గార్డ్ ఆఫీస్ రైటర్ శ్రవణ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలు

**సజావుగా జరిగేందుకు ప్రోసిడింగ్ అధికారుల పాత్ర కీలకం**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



టైమ్స్ ఆఫ్ వార్త –మెదక్ జిల్లా ప్రతినిధి
గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రోసిడింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ నందు అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, సైన్స్ అధికారి రాజిరెడ్డి తో కలిసి గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహించడంలో భాగంగా ప్రోసీడింగ్ అధికారులకు, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలతో, అధికారుల నియామకంతో పాటు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, బ్యాలెట్ బాక్సుల వినియోగం, శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. 2549 మంది ప్రోసిడింగ్ అధికారులకు జిల్లావ్యాప్తంగా ఐదు కేంద్రాలలో శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.గతంలో ఎన్నికలలో నిర్వహించిన అనుభవాల దృష్టిలో పెట్టుకుని బాధ్యతగా విధులు నిర్వహించాలని బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పేపర్లతో ఎన్నికల నిర్వహణ ఉంటుందని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉంటాయని ,ఎన్నికల సామాగ్రిని పరిశీలించుకోవాలన్నారు.ఈ ప్రక్రియ మొత్తం గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడటానికే ఉపయోగపడుతుందన్నారు. గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలకు గాను 492 గ్రామపంచాయతీలలో 4220 వార్డులు ఉన్నాయని 4220 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగుతుందని చెప్పారు., 190 ఎంపీటీసీ 21 జడ్పిటిసి స్థానాలకు గాను 1052పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

# యాత్ర దానం ద్వారా సామాజిక సేవలో పాల్గొనాలి

**స్వచ్ఛంద సంస్థలకు, కార్పొరేట్ సంస్థలకు జిల్లా కలెక్టర్ పిలుపు**



టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రారంభించిన వినూత్న పథకం "యాత్ర దానం ద్వారా సామాజిక సేవలో పాల్గొనాలని స్వచ్ఛంద సంస్థలకు, కార్పొరేట్ సంస్థలకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు.శుక్రవారం కలెక్టరేట్ ఛాంబర్ లో ఆర్టీసీ డిఎం సురేఖ, ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి యాత్ర దానం కరపత్రాలను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ బస్సు యాత్ర దానం చేయడానికి వినూత్న పథకం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. వివిధ సంఘాలు, స్వంత్ఛంధ సంస్థలు, వ్యక్తులు, కుటుంబాలు, ఎన్ ఆర్ వోలు, వెబ్ జి, ఓ లు, యూత్ ఆర్గనైజేషన్స్, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు స్పాన్సర్ షిప్ చేసి అనాధలకు వృద్ధాశ్రమాలకు, ప్రభుత్వ పాఠశాలలకు, పేద విద్యార్థులకు, పేదవారికి అన్న దానం, వస్త్ర దానం, విద్యా దానం చేస్తూ తమ ' ఉదారతను చాటుతున్న ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మా బస్సు ద్వారా " యాత్ర దానం" చేయటానికి ఆర్.టి.సి. సంస్థ వారు ఒక వినూత్న పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకంలో సహాయ సహకారాలు అందించాలన్నారు.ఆర్టీసీ డిఎం సురేఖ మాట్లాడుతూపుట్టిన రోజులు, పెళ్ళి రోజులు, ఇతర శుభకార్యాలు, కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం ఆర్ టిసి సంస్థ యాత్ర దానం పథకం సహాయ సహకారాలు అందించిన ద్వారా ఎంతోమంది పేదవారికి పుణ్యక్షేత్రాలు పర్యాటక ప్రాంతాలు, విహార విజ్ఞాన యాత్రలు, ఇతర దర్శనీయ స్థలాలు చూపించే మంచి అవకాశం కల్పించడం జరుగుతుందని చెప్పారు. యాత్ర దానం చేయవలసిన వారు మీరు ఇవాలనుకున్నా యాత్ర వివరాలను తెలియపరుస్తూ సంస్థకు విరాళం అందజేసినట్టైతే సురక్షితమైన బస్సు సదుపాయాన్ని కల్పించటానిక మెదక్ మరియు నర్మాపూర్ డిపో సిబ్బంది అందుబాటులో ఉంటారని యాత్ర దానం చేయవలసిన వారు వారు మెదక్ డిపోలో నర్సాపూర్ 9959226268, 7780 77 5815, 81422-522-82 డిపోల 9491634420, 9701724155 నంబర్లను సంప్రదించవచ్చు. అని వివరించారు.

## ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు

**ఎస్పీడి.వి. శ్రీనివాస రావు**

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ సాయుధ పోరాటంలో పేదల హక్కుల కోసం నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించారు. సామాజిక న్యాయం కోసం, పేదల హక్కుల కోసం చేసిన ఆమె పోరాటం ఈ తరం యువతకు స్ఫూర్తిదాయకం. తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఆమె చేసిన త్యాగాలు మనందరికీ ఆదర్శం. వారి ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ , సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రీ సుభాష్ చంద్ర బోస్ , ఏఆర్ డీఎస్పీ శ్రీ రంగ నాయక్ , డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీ మధుసూదన్ గౌడ్ , ఆర్ఐ శ్రీ శైలేందర్ , ఎస్ఐలు శ్రీ నరేష్, శ్రీ మహిపాల్, శ్రీ భవానీ కుమార్ , జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా భవాని యూత్ ఆధ్వర్యంలో కుంకుమార్చన అన్న ప్రసాదం


టైమ్స్ అఫ్ వార్త–మెదక్ జిల్లా ప్రతినిధి
మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలో నస్కల్ గ్రామంలో శ్రీ దుర్గ భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వయంలో 5 వ రోజు శ్రీ మహాలక్ష్మీ అమ్మవారిగా భక్తులకు ప్రజలకు దర్శనమిస్తున్నారు. అందులో భాగంగా ఈరోజు కుంకుమ అర్చనా కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాదం సింగరమైన రామచంద్రం కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో పూజారి విశ్వేశ్వర శర్మ,శ్రీ దుర్గా భవాని యూత్ సభ్యులు మెట్టు స్వామి,నాని ,నరేష్,నవీన్,డి.నాగరాజు మహేష్, స్వామి, శివ, నిరటీ రాజు, ఎమ్మా స్వామి, పిట్ల శ్రీను, మంగళి రాజు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



## రానున్న నాలుగు రోజుల్లో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి



రానున్న 04 రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.శుక్రవారం పాపన్నపేట మండలం గణపురం ఆనకట్ట ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న 04 రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాకు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున గౌరవ ముఖ్యమంత్రివర్యులు సూచన మేరకు ఆరెంజ్ ఎల్లార్ట్ లో ఉన్న 21 జిల్లాల కలెక్టర్లుకు రెవెన్యూ మినిస్టర్ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ ప్రజలందరినీ అప్రమత్తం చేయాలని ఆదేశించారని తెలిపారు.మన పక్క జిల్లాలో కూడా భారీ నుండి అతి భారీ వర్షాలు పడుతున్న నేపద్యంలో దూర ప్రాంత పర్యటనలు వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వర్షాల ప్రభావం, నీటి ప్రవాహాల స్థితిపై సమాచారం సేకరించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంతెనలు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లా ప్రజలందరికీ నిరంతరం జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పొంగి పొర్లుతున్న వాగులు దాటకుండా పటిష్ట బందోబస్తు, బారికేడ్లు ఏర్పాటు చేసేలా పటిష్ట చర్యలు తీసుకున్నట్టు చెప్పారు చెరువులు, వాగులు, నదుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రిస్తున్నట్లు వివరించారు.క్షేత్రస్థాయిలో విధుల్లో ఉంటూ, అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అండగా ఉందనే భరోసాను ప్రజలకు కల్పించాలని హితవు పలికారు

## ఇందిరమ్మ ఇండ్లకు బిల్లుల చెల్లింపులో జప్యం లేకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి
పేదవారికి సొంత ఇంటి కల నెరవేర్చాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.పాపన్నపేట మండలం నాగ్సన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను కలెక్టర్ పరిశీలించారు. మంజూరైన ఇండ్లు వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న పురోగతిని సంబంధిత హౌసింగ్ ఏ.యి ని అడిగి తెలుసుకున్నారు.జాప్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు మంజూరు: అయ్యే విధంగా చూడాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు బిల్లుల చెల్లింపు లో జప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు చేయడం జరిగింది , అందులో ఎన్ని నిర్మాణాలలో ఉన్నాయో, ఎన్ని స్లాబ్ లెవల్ లో ఉన్నాయి , ఎన్ని బేస్మెంట్ లెవల్ ఉన్నాయ అని ఎంపీడీఓ ని అడిగి తెలుసుకున్నారు.బేస్మెంట్ లెవల్, లెంటల్ లెవల్ వరకు పూర్తి అయిన వారికి లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని తెలుసుకున్నారు.ఇంకా ఫోటో కాప్చర్ చేయనవి ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే చేయాలని హౌసింగ్ ఏఈ లను ఆదేశించారు. గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి , అవి ఏ ఏ దశల్లో వున్నాయి అని పరిశీలించారు. ఈ కార్యక్రమలో సంబంధిత అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# లయన్స్ క్లబ్‌ల సేవలు అభినందనీయం...

- పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే...
- ప్రైవేట్ ఆసుపత్రుల్లో నిలువుదోపిడి...
- వారిని కనిపెట్టి జైలుకు పంపుతాం...
- ప్రజలకు మేము అండగా ఉన్నాం..
- నిరంతర విద్యుత్ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం..
- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

లయన్స్ క్లబ్ ల సేవలు అభినందనీయమని, నిరంతర విద్యుత్ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రి ప్రాంగణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్, లయన్స్ క్లబ్ శ్రీ హరి సేవా ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలకు కుక్కర్లు, చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తో కలిసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. అంగన్వాడీ ల సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తగిన కృషి చేస్తుందన్నారు. ఈ సందర్బంగా అంగన్వాడీ సూపర్ వైజర్లకు కుక్కర్లు అందజేశారు. ఐఐటీ లో సీటు సాధించిన విద్యార్థికి లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్, లయన్స్ క్లబ్ ఆఫ్ జూబిలీ హిల్స్ ల ఆధ్వర్యంలో లాప్ టాప్ అందజేశారు. ముందుగా లయన్స్ కంటి ఆసుపత్రికి 28లక్షల రూపాయలతో సమకూర్చిన నూతన వాహానానికి పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. అంతకు ముందుగా డివిజన్ లోని సాలూర మండలంలోని జాడీ గ్రామంలో 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసి మాట్లాడారు. చక్కెర కర్మాగారం ప్రారంభించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉన్నప్పటికీ చెరకు సాగుకు రైతులు ముందుకు రావడం లేదని ఎమ్మెల్యే అన్నారు. రైతులు అయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసారన్నారు. ఉపాధ్యాయులను నియమించడం, వివిధ ప్రభుత్వ శాఖలలో అధికారులను, సిబ్బందిని, నియమిస్తుంటే బిఆర్ఎస్ పార్టీ నానా గొడవలు సృష్టిస్తున్నాయని అన్నారు. కోర్టులకేక్కి నియామకాలు జరుగకుండా అడ్డుతగులుతున్నారని అన్నారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించాడానికి కృషి చేస్తున్నామని అన్నారు. బోధన్ నియోజకవర్గంలో సుమారు 50కోట్ల రూపాయలతో మూడు సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అంగన్ వాడీలకు సమస్య లేమైన ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జబ్బులతో ప్రైవేటు ఆసుపత్రుల్లో కి వెళితే కొన్ని ఆసుపత్రులు ప్రజలను దోచుకు తింటున్నాయని అలాంటి వారిని కనిపెట్టి జైలుకు పంపుతామని అన్నారు. ప్రజల తరుపున తాము ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహసీల్దార్ విట్టల్ ,సీడీపీఓ పద్మ, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, లయన్స్ ప్రతినిధులు వేమూరి లక్ష్మీ, నర్సింహారెడ్డి, పోలవరపు బసవేశ్వర్ రావు, నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శరత్ రెడ్డి, దాము, మంధర్నా రవి, చీల శంకర్, చిత్రాల ప్రమోద్ కుమార్ చిన్న, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రకాష్ పటేల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య పిలుపు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలి, దడువాయి, చాట, గుమస్తా, స్వీపర్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండవ మహాసభను జయప్రదం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య పిలుపునిచ్చారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీ దడువై చాట గుమస్తా స్వీపర్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రెండవ రాష్ట్ర మహాసభను నిజామాబాద్ శ్రద్ధ ఆనంద్ గంజిలోని ఉమామహేశ్వర ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు భూపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగా రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు హాజరవుతున్నారన్నారు. కావున కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండలం తూర్పుగూడెం గ్రామంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో, పశు వైద్య శాఖ సౌజన్యంతో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి లిలితుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ, పాల ఉత్పత్తి పెంచేందుకు పశువులకు ఉచిత మందులు అందజేస్తున్నామని తెలిపారు. ఎదకు రాని పశువులు, చులికట్టని పశువులు, గర్భాశయ వ్యాధులతో బాధపడుతున్న పశువులకు తగిన చికిత్సలు అందించామన్నారు. అలాగే పాల ఉత్పత్తి పెంచేందుకు క్యాల్షియం టానిక్, మినరల్ మిక్సర్ ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా 56 పశువులకు ముద్ద చర్మవ్యాధి నివారణ టీకాలు, 32 ఎదకు రాని పశువులకు ప్రత్యేక మందులు, 56 పశువులకు క్యాల్షియం-మినరల్ మిక్సర్ టానిక్, 32 దూడలకు నట్టల నివారణ మందులు అందజేశామని వివరించారు. అదేవిధంగా కేవలం ఆడదూడలు మాత్రమే పుట్టించడానికి కావలసిన వీర్యం అందుబాటులో ఉందని, రైతులు దీనిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారు దయాకర్, జిల్లా ఫస్ట్ వైద్య కార్యాలయం సహాయ సంచాలకులు డాక్టర్ వెంకన్న, తుంగతుర్తి సహాయ సంచాలకులు డాక్టర్ రవి ప్రసాద్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్, సిబ్బంది రాజశేఖర్, రవి, గోపాలమిత్రులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీను, లింగయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నాగారం ఎస్ఐగా యాకూబ్



టైమ్స్ ఆఫ్ వార్త-నాగారం

నాగారం మండల నూతన ఎస్ఐగా ఎస్‌కె. యాకూబ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నల్గొండ డీసీఆర్బి లో పని చేసి బదిలీ పై ఇక్కడికి వచ్చారు. గతం లో ఇక్కడ పని చేసిన ఐలయ్య సూర్యాపేట కు బదిలీ పై వెళ్ళారు. ఈ సందర్భంగా నూతన్ ఎస్ ఐ మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లుభట్టి విక్రమార్క సిపార్స్ మేరకు నాగిలిగొండ గ్రామానికి చెందిన షేక్ నజీమా రూ.20వేలు ఎర్రిబోయిన.సావిత్రి రూ.27,500 కోసూరి నిర్మల రూ.28,500 లను వివిధ అనారోగ్య కారణాల చేత వివిధ హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సిఫార్సు చేసినారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పగడాల రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు చాట్ల రాజశేఖర్, కోశాధికారి పంది మురళి మాజీ సర్పంచ్ జమ్ముల కృష్ణారెడ్డి కిసాన్ సెల్ అధ్యక్షుడు మద్దినిలక్ష్మయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏపూరి సత్యం, గడ్డం రామారావు ,జమ్మల అశోక్ రెడ్డి, పంది వీరభద్రం ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు అరికొట్ల బాలశౌరి ,ఇమ్మడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అంకాపూర్ నుంచి డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టడం సంతోషం

మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఆదర్శ గ్రామం అంకాపూర్ నుంచి డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషంగా ఉందని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. అంకాపూర్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి. వినయ్ కృష్ణారెడ్డి తో కలిసి పాల్గొన్నారు. పేద కుటుంబం సొంతింటి కల నెరవేర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తోందని, రెండు పడక గదుల ఇళ్లను పంపిణీ చేస్తోందని తెలిపారు. ఆధునిక వ్యవసాయంలో ఆదర్శంగా నిలుస్తున్న అంకాపూర్ గ్రామ రైతులు, మరింత ప్రగతి సాధించేలా చొరవ చూపాలన్నారు. అధిక దిగుబడి, నాణ్యమైన పంట ఉత్పత్తులు సాధించేలా ఈ ప్రాంత రైతాంగానికి ప్రభుత్వ పరంగా అవసరమైన తోడ్పాటును అందించాలని జిల్లా యంత్రాంగాన్ని కోరారు. జిల్లా రైతులు కూడా సాంప్రదాయంగా వస్తున్న వరి సాగుకే పరిమితం కాకుండా, పంట మార్పిడి పద్ధతులను పాటించాలని, నూతన వంగడాల దిశగా దృష్టిని కేంద్రీకరిస్తూ అంకాపూర్ కు మరింత వన్నె తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, హౌసింగ్ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పవన్ కుమార్, డీ.ఈ నివర్తి, ఆర్మూర్ ఎంపీడీఓ శివాజీ, తహసీల్దార్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యక్రమాల్లో ఎస్ఐ వీరేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండల కేంద్రంలో వర్షాలకు రోడ్డు డ్యామేజ్ అయ్యి ఇనుప చువ్వలు తేలి గత కొన్ని రోజుల నుండి ప్రజలు వాహనదారులు ఇబ్బంది పడుతుండగా గమనించి దానిని మరమ్మత్తు చేయించడం జరిగింది. డ్యామేజ్ రోడ్ ను బాగు చేయించిన ఎస్సైను పలువురు గ్రామస్తులు అభినందించారు.

## బండి సంజయ్‌ను కలిసిన మండల బిజెపి నాయకులు..



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

కరీంనగర్ లో స్వయంభు గా వెలిచిన శ్రీ మహాశక్తి అమ్మ వారి దేవాలయంలో దర్శించుకోని, కేంద్ర హెూమ్ సహాయ శాఖ మంత్రివర్యులు బండి సంజయ్ నేతృత్వంలో జరుగుతున్న దసరా నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న బిజెపి నాయకులు కొండ గోపి, దేశిన్ని గోపాల్ రావు .

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త వైరా



వైరా శాంతినగర్ నందు మేరీ ఇమ్మాక్లైట్ హై స్కూల్ నందు స్కూల్ యాజమాన్యం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ సంబరాల్లో స్కూల్ ఉపాధ్యాయినీలు,పిల్లలు ఆటపాటలునృత్యంలతో ఆనందోత్సవలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేరడలో సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన వంకాయలపాటి మాధవరావు కు 30,000/ వేలరూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కును ఆయనకు అందజేశారు . కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు చెవుల తిరుపతిరావు, వంకాయలపాటి నరసయ్య, వంకాయలపాటి అశోక్, దోమకొండ శ్రీను ,చెవుల వెంకటి ,కొల్లి శివకృష్ణ, షేక్ సొందు, దోమకొండ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

## నాగులవంచ జూనియర్ కళాశాలలో పేరెంట్ ,టీచర్ మీటింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగులవంచ యందు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఇంటర్ విద్య కమిషనర్ కృష్ణా ఆదిత్య ఆదేశాల మేరకు రాష్ట్రంలో అన్ని జూనియర్ కళాశాల తో పాటు నాగులవంచ జూనియర్ కళాశాల యందు పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులు ప్రిన్సిపాల్ నవీన్ బాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన గమనించాలని కళాశాల నుసందర్శించి పిల్లల చదువు ,హాజరు తదితర విషయాలు తల్లిదండ్రులు తమ బాధ్యతగా తెలుసుకోవాలని సూచించారు. కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల ప్రవర్తన గమనిస్తూ వారి కి చదువు ఏకగ్రత కలిగేలా ఇంటి పరిసరాలు ఉండాలని సూచించారు. వరప్రసాద్ మాట్లాడుతూ పిల్లల నడవడిక ప్రస్తుతం సరిగా లేదని సమాజంలో అనేక చెడు మార్గాలు అలవాటు పడుతున్నారని వివరించారు. కృష్ణార్జున మాట్లాడుతూ పిల్లలు ఉన్నత శిఖరాలకు చేరాలంటే నిరంతరం వాళ్ళు కష్టపడేలా చేయాలని గొప్ప వారి జీవిత చరిత్రను వారికి చూపించాలని పిల్లల మార్పు చేయాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లయ్య మాట్లాడుతూ సమాజంలో చెడువేసనలకు అధికంగా గురవుతున్నారని సినిమాలు మీడియా ప్రభావం ఎక్కువగా ఉందని తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజిఎంఓ రాంబాబు,అధ్యాపకులు అయూబ్,అల్లువిజయ్ ,శ్రీనివాసరావు. నాగేశ్వరరావు ,వీరాంజనేయుల,ఐలేశ్వర్, వేణు,ఉష, కళాశాల సిబ్బంది పద్మావతి .యశోద ,సాయి చరణ్ ,సూరారెడ్డి, కొండలరావు ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



# సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో కుల నిర్మూలన కోసం పోరాడుదాం

కులాంతర వివాహాలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి

సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మహాత్మ జ్యోతిభాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ నిజామాబాద్ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "కుల నిర్మూలన సదస్సు"ను కోటగల్లీలోని జిల్లా పద్మశాలి భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ... మహాత్మ జ్యోతిభాపూలే కుల వ్యవస్థకు వ్యతిరేకంగాను, దాని నిర్మలనా లక్ష్యంగాను 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్ ను ఏర్పరిచారన్నారు. సెప్టెంబర్ 24 నుంచి 30 వరకు కుల నిర్మూలన చైతన్య సదస్సులు, సమావేశాలు జరుపుతున్నామన్నారు. మన దేశంలో కుల వ్యవస్థ సామాజిక ప్రజాస్వామ్యానికి, రాజకీయ ప్రజాస్వామ్యానికి ప్రత్యక్షంగా వ్యతిరేకంగానూ, ఆటంకంగాను ఉన్నదన్నారు. కులాంతర వివాహాల వల్లనే కుల నిర్మూలన లక్ష్యం సాకారమౌతుందన్నారు. కులాంతర, మతాంతర, ప్రేమ వివాహాలను ప్రభుత్వాలు, పౌర సమాజం ప్రోత్సహించాలన్నారు. కులాంతర, ప్రేమ వివాహాలు చేసుకున్న వారిపై పరువు పేరుతో హత్యలు, దాడులు చేయడం గత 12 సంవత్సరాలుగా తీవ్రమైందన్నారు. ఎందుకు ఆర్ఎస్ఎస్, బిజెపి శక్తుల కుల, మతోన్మాద రాజకీయాలే కారణమన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రక్షణ కరువైందన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహకాలు అందించడంలో పాలకవర్గాలు తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శిస్తున్నాయని ఆరోపించారు. కులాంతర, మతాంతర, ప్రేమ వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం, పోలీసులు రక్షణ కల్పించాలని, కనీసం 10 లక్షల రూపాయలు ప్రోత్సాహకం అందించాలని, ఉపాధి మార్గాలను చూపించాలని డిమాండ్ చేశారు. పరువు హత్యలు, దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే ఏ లక్ష్యం కోసం సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశారో, ఆ లక్ష్యం కోసం పనిచేయాల్సిన కర్తవ్యం ప్రస్తుతం మరింత పెరిగిందన్నారు. సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో కుల నిర్మూలన కోసం మరింత చైతన్యవంతంగా పోరాడాలన్నారు. అరుణోదయ కళాకారులు తమ పాటలతో చైతన్యపరిచారు. ఈ సదస్సులో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం. నరేందర్, నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న, బోధన్ డివిజన్ కార్యదర్శి డి. రాజేశ్వర్, సీఎల్సీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవీందర్, మాస్ లైన్ జిల్లా నాయకులు కే. గంగాధర్ లు మాట్లాడారు. పార్టీ నగర కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా నాయకులు బి. మల్లేష్, డి. కిషన్, బి. మురళి, పీవోడబ్ల్యు జిల్లా కార్యదర్శి కే. సంధ్యారాణి, పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి కే. గణేష్ నాయకులు గంగమల్లు, గంగారం, శంకర్, నాగమణి, భాస్కర స్వామి, రమేష్, అమూల్య, చరణ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (27-09-2025)mA_times of varha main (13-2).qxd 9/27/2025 6:45 AM Page 5



## ఎడపల్లిలో నేడు సామాజిక తనిఖీ...

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ఎడపల్లి మండలంలో ఉపాధిహామీ ద్వారా చేసిన పనుల పై సామాజిక తనిఖీ బృందం ఆడిట్ నిర్వహించనున్నట్లు ఇంచార్జి ఏపిఓ సాయిబాబా తెలిపారు.సామాజిక తనిఖీ బృందం ఉపాధి హామీ పనులపై క్షేత్రస్థాయిలో విచారణ జరుపుతున్నారు.గత సంవత్సరం ఏప్రిల్ 1నుండి 2025 మార్చి31వరకు జరిగిన ఉపాధి హామీ పనుల్లో నిధుల వినియోగంపై ఈనెల 20నుండి 26 వరకు తనికి బృందం పూర్తి విచారణ చేపట్టి నేడు మండల కేంద్రంలో 17 గ్రామాలలో సామాజిక తనిఖీలు నిర్వహించిన డీఆర్పిలు, ఎస్ఆర్పిలు తమ నివేదికలను ప్రజావేదిక ద్వారా బహిర్గతం పరచనున్నారని ఏపిఎం తెలిపారు.

## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఐలమ్మకు ఘన నివాళి



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని, నగరంలో గల వినాయక్ నగర్, మహనీయుల కూడలిలో టీఎన్జీవోస్ పక్షాన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, నేతికుంట శేఖర్ అధ్యక్షతన ఆ వీర వనిత విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ తోపాటు రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి సర్వే శాఖ స్పెషల్ యూనిట్ జిల్లా అధ్యక్షులు సూర్య ప్రకాష్, జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, సలహాదారులు వనమాన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్దుర్కి సోమేశ్వర ఆలయంలో భారుడ్ కార్యక్రమం...

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో సోమేశ్వర కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.గత రెండు సంవత్సరాలుగా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.నేడు శనివారం రాత్రి 9గంటలకు కల్దుర్కి సోమేశ్వర్ ఆలయంలో భారుడ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అధ్యక్షులు కథం రమేష్,ఉపాధ్యక్షులు సంబాజీ విశ్వనాద్,కోశాధికారి కౌటే యోగేష్, సభ్యులు రాజ్ కుమార్,మాధవరావు,బాబు,హాంగర్గ రాజు ,వజ్రే నీలకంఠ లు కోరారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం ప్రత్యేక చొరవ

### ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / ఆర్మూర్**



తన స్వగ్రామంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ కోసం తాను ప్రత్యేక చొరవ చూపడం జరిగిందని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. అంకాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.., అర్హులైన మిగతా లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఇంకనూ ఎవరైనా అర్హులు మిగిలి ఉంటే వారికి కూడా తప్పనిసరిగా ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, హౌసింగ్ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పవన్ కుమార్, డీ.ఈ నివర్తి, ఆర్మూర్ ఎంపీడీఓ శివాజీ, తహసీల్దార్ సత్యనారాయణ తదితరులున్నారు.

## కాంగ్రెస్ భవన్‌లో ఘనంగా ఈరావత్రి అనిల్ పుట్టినరోజు వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

కాంగ్రెస్ భవన్ లో ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణు రాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మాజీ ప్రభుత్వ ఈరవత్రి అనిల్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు రాజు మాట్లాడుతూ ఈరావత్రి అనిల్ పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ భవన్ నందు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనిల్ అన్న ఎల్లప్పుడు బడుగు బలహీన ప్రజల కోసం ఆలోచిస్తూ వారి అభివృద్ధి తమ సంతోషంగా భావించి పనిచేసిన నాయకుడని, ఎల్లవేళల కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేసిన నాయకుడని ఆయనను కొనియాడారు. ఈరవత్రి అనిల్ అన్న మరింత ఎత్తుకు ఎదిగి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని ఆ దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయికిరణ్, శివ. హరీష్, అభిలాష్, గణేష్, పండు, ధనుషు, తేజ, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఐలమ్మ ఆశయాల సాధనకు కృషి చేయాలి



### ఎమ్మెల్యే ధన్పాల్, అదనపు కలెక్టర్ అంకిత్ ఘనంగా జయంతి ఉత్సవాలు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు అంకిత భావంతో కృషి చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ, అదనపు కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం వినాయక్ నగర్ లో గల విగ్రహానికి ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్, ఇతర జిల్లా శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో న్యూ అంబేద్కర్ భవన్ లో జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ జయంతి వేడుక జరిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేశారని గుర్తు చేశారు. హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసి స్ఫూర్తిని నింపారని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నర్సయ్య, సహాయ అభివృద్ధి అధికారి గంగాధర్, రజక కులాల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అంకాపూర్‌లో డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ

### లబ్దిదారులతో గృహ ప్రవేశాలు చేయించిన ఎమ్మెల్యేలు, కలెక్టర్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో రెండు పడక గదుల ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి 92 మంది అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపు పత్రాలను అందజేశారు. పండుగ వాతావరణం నడుమ శాస్త్రోక్తంగా పూజలు జరిపించి, లబ్దిదారులతో గృహ ప్రవేశాలు చేయించారు. సుదీర్ఘ కాలం నుంచి వేచి చూస్తున్న డబుల్ బెడ్రూం ఇంటి కల సాకారం కావడంతో లబ్ధిదారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, హౌసింగ్ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పవన్ కుమార్, డీ.ఈ నివర్తి, ఆర్మూర్ ఎంపీడీఓ శివాజీ, తహసీల్దార్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659700ను సంప్రదించాలి

### ప్రజలకు సూచించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్**

వచ్చే ఈ రెండు మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురియనున్నట్లు వస్తున్న వాతావరణ సూచనల మేరకు ప్రజలు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా 100 డైల్ లేదా పోలీస్ స్టేషన్ వారిని లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659700 నంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ప్రజలకు సూచించారు. మహారాష్ట్రలోని ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరదలు వస్తున్న సందర్భంగా కందకుర్తి గోదావరి బ్రిడ్జిను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సందర్శించి పరిశీలించారు. రానున్న రెండు లేదా మూడు రోజులు అతి భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉంది కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండగలరన్నారు. ప్రజలు ఎలాంటి అవసరానికైనా సంబంధిత పోలీసులను సంప్రదించాలన్నారు. ఇందులో భాగంగా బోధన్ డివిజన్ పరిధిలోని రెంజల్ మండలం లోని కందకుర్తి గ్రామ సమీపంలో గల కందకుర్తి గోదావరి బ్రిడ్జిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కందకుర్తిలో గల ఎగువన నిజాంసాగర్ ప్రాజెక్టు కెనాల్, విష్ణుపురి నాందేడ్ జిల్లా నుండి భారీగా వస్తున్న వరద ప్రవాహం వలన కందకుర్తి గోదావరి బ్రిడ్జి పై నుంచి నీటి ప్రవాహం భారీగా ప్రవహిస్తున్న సందర్భంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రానున్న రెండు, మూడు రోజులు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సమాచారం మేరకు ప్రజలు



అప్రమత్తంగా ఉండాలని, వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఎవరు కూడా నీటి ప్రవాహం వద్దకు రాకూడదని కోరారు. అత్యవసర సమయంలో సంబంధిత రెంజల్ పోలీస్ స్టేషన్ వారిని లేదా డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659700 సంప్రదించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్. సంతోష్ రెడ్డి, రెంజల్ ఎస్సై కె. చంద్ర మోహన్, రెంజల్ ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ తదితరులు ఉన్నారు.



## 'కలెక్టరేట్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు'

### పాల్గొన్న ఎమ్మెల్యేలు, కలెక్టర్, సీ.పీ

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ వేడుకకు అట్టహాసపు ఏర్పాట్లు చేశారు. శాసన సభ్యులు డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి, దన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి తదితరులతో పాటు యావత్ జిల్లా యంత్రాంగం భాగస్వాములైన ఈ వేడుకతో కలెక్టరేట్ ప్రాంగణం సరికొత్త శోభతో ఉట్టిపడింది. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. ప్రకృతిని ఆరాధించే ఈ వేడుక ఔన్నత్యం ఆవిష్కృతం అయ్యేలా, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అనే తేడా లేకుండా మహిళా ఉద్యోగులు, ఐ కే పీ, మెప్మా మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు వన్నెలద్దారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు. ఎమ్మెల్యేలు, కలెక్టర్, సీ.పీ గౌరీమాతకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను ఇనుమడింపజేశాయి. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి వరకు కూడా ఏమాత్రం అలసట చెందకుండా మహిళలు ఎంతో హుషారుగా బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. దేదీప్యమానమైన విద్యుత్ దీపాల వెలుగులలో, అందంగా అలంకరించుకుని నూతన దుస్తుల్లో బతుకమ్మలతో తరలి వచ్చిన అతివలతో కలెక్టరేట్ ప్రాంగణం అంతా సరికొత్త శోభను సంతరించుకుని అందమైన దృశ్యాన్ని ఆవిష్కరింపజేసింది. దాండియా, కోలాటాలు, బతుకమ్మ ఆటపాటలతో ఎటు చూసినా సందడి వాతావరణం కనిపించింది. ఈ వేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులకు, మహిళలకు జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మూసారాంబాగ్ బ్రిడ్జి మూసివేత

హైదరాబాద్: శుక్రవారం సాయంత్రం నగరంలోని పలు ప్రాంతాల్లో మరోసారి భారీ వర్షం కురిసింది. దీంతో మూసారాంబాగ్ బ్రిడ్జి పై నుంచి మూసీ వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో మూసారాంబాగ్ బ్రిడ్జిపైకి వాహనాలను.. పోలీసులు, రెవెన్యూ అధికారులు నిలిపివేశారు. భారీ వర్షాలకు ఉస్మాన్ సాగర్ నిండిపోవడంతో పైనుంచి నీటిని దిగువ ప్రాంతాలకు వదలడంతో అంబర్‌పేటలోని మూసారాంబాగ్ బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు బ్రిడ్జిపై బారికేడ్లు ఏర్పాటు చేసి మూసివేశారు. దీంతో దిల్‌సుఖ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలను గోల్నాక కొత్త బ్రిడ్జి వైపు దారి మళ్లించారు.

## "ఐలమ్మ ఈ తరం మహిళలకు ఆదర్శం"

### అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

ఈతరం మహిళా సమాజానికి చాకలి ఐలమ్మ ఎంతో ఆదర్శం అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాద్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలకు ధన్పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ మోర్చా నాయకులతో కలిసి వినాయక్ నగర్ విగ్రహాల పార్క్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో దొరలు, భూస్వాములు, పెత్తందారులు బడుగు, బలహీన వర్గాల ప్రజలను వెట్టిచాకిరీ చేపిస్తు బానిసలుగా చూస్తున్న రోజుల్లో చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం దున్నేవాడిదే భూమి అంటు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా విస్నూర్ దేశ్ ముఖ్ ను ఎదిరించిన తెలంగాణ వీర వనిత సాకాలి ఐలమ్మ అని కొనియాడారు. రాణి రుద్రమ్మ పౌరుషన్నిపాలు పంచుకున్న ఓరుగల్లు ముద్దు బిడ్డ సాకాలి ఐలమ్మ ఆనాడు ఆమె పండించిన పంటను దొర గుండాలు అక్రమంగా తీసుకెళ్తుంటే ఎదురు తిరిగి గుండాలను తరిమి కొట్టిన ఆమె విజయం తెలంగాణలో భూ పోరాటానికి నాంది పలికెల చేసిందన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తి నేటి మహిళా లోకానికి ఆదర్శం అని, ఆడది అంటే అభల కాదు... ఆది పరశక్తి అని రుజువు చేసిన దీర మహిళా చాకలి ఐలమ్మ అన్నారు. ఆడవాళ్లు అంటే వంటింటి కుందేళ్లు అనుకునే సమాజంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ మహిళా రిజర్వేషన్ బిల్ తెచ్చి యావత్ మహిళా లోకాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోయే లక్ష్యంతో బిజెపి పనిచేస్తుందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ లో ఇద్దరే మహిళలు ఖురేషి, వ్యోమిక ఉగ్రస్తావరాలను ద్వాంసం చేసి భారతీయ మహిళా నారీ శక్తి అంటే ఏంటో ప్రపంచానికి నిరూపించారని అన్నారు. నేటి మహిళలు చాకలి ఐలమ్మ, రాణి రుద్రమ్మ, ఝాన్సీ లక్ష్మి భాయ్ లాంటి వీర వనితల పోరాట స్ఫూర్తితో వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అవరోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి నాగోళ్ళ లక్ష్మినారాయణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు స్వామి యాదవ్, గిరి బాబు, నాగరాజు, బుస్సాపూర్ శంకర్ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు....

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని పురపాలక సంఘం ఆధ్వర్యంలో కార్యాలయం ఆవరణలో శుక్రవారం నాడు కమిషనర్ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు బతుకమ్మను తీసుకువచ్చి పాటల పాడి ఆడారు. బతుకమ్మ ఆటపాటలతో మున్సిపల్ కార్యాలయం ఆవరణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయం సిబ్బంది, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం, 27-09-2025
6

# ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

### సబ్ కలెక్టర్ కిరణ్మయి....



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండల పరిధిలో శుక్రవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయిపర్యటించారు. అంకోల్, కామశెట్టిపల్లి, నస్రుల్లాబాద్ గ్రామాలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈసందర్భంగా సబ్ కలెక్టర్ కిరణ్మయిప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు.కేటాయించిన లబ్ధిదారులు తక్షణమే పనులు పూర్తి చేసుకోవాలనిసూచించారు. నిర్మాణంలో ఆలస్యం చేయకుండా ప్రభుత్వం అందిస్తున్న నిధులు, సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇళ్ల పనులను పూర్తి చేయడంలో ఎటువంటి సమస్యలు ఉన్నా గ్రామ స్థాయి అధికారులు , సిబ్బందిని సంప్రదించాలని చెప్పారు. గ్రామంలో జరుగుతున్న నిర్మాణ పనులను సక్రమంగా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## బాన్సువాడ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం

### సమావేశం విజయవంతంగా నిర్వహించినందుకు సంతోషం వ్యక్తం చేసిన నోడల్ అధికారి షేక్ సలాంలిలి



**టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ:**
బాన్సువాడ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం తల్లిదండ్రులు-అధ్యాపకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ అసద్ ఫారుఖ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి విద్యార్థినుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అసద్ మాట్లాడుతూ కళాశాల నిధులు, సౌకర్యాలు, విద్యార్థినుల చదువు, హాజరు శాతం, క్రమశిక్షణ తదితర అంశాలను విపులంగా వివరించారు. ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం సమావేశానికి హాజరై, విజయవంతంగా నిర్వహించినందుకు ప్రిన్సిపాల్ అసద్ ఫారుఖ్‌తో పాటు అధ్యాపకుల బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రులు కళాశాలలో ఉన్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఆత్మీయ సమావేశం నిర్వహించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసరావు, పద్మ, గంగాధర్, రమ్యశ్రీ, స్వప్న, రమేష్, సరిత, శైలజ, వైష్ణవి, రీతు, హర్షిత, అబ్దుల్ సమీ, కీర్తి, క్రాంతి, వైశాలి, జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రజాక్, ల్యాబ్ అటెండర్లు శంకర్, రత్న, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముట్టడి యత్నం.. సంబంధిత అధికారికి వినతి



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిజామాబాద్ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సి ఐ టీ యూ) జిల్లా కమిటి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు పోలీస్ నిర్బంధాన్ని దాటుకొని డి పి ఓ కార్యాలయంలోకి చొచ్చుకుపోయే ప్రయత్నం చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి జంగం గంగాధర్, కార్మికులకు మద్దతుగా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుజాత, కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి కొండా గంగాధర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పట్ల వివక్షతతో వ్యవహరిస్తోందన్నారు. మూడు నెలలుగా కార్మికులకు వేతనాలు ఇవ్వకపోతే ఎలా బ్రతకాలని వారు ప్రశ్నించారు. వెంటనే బకాయి వేతనాలు విడుదల చేయాలని, పండుగకు ఇవ్వాల్సిన బట్టలు, నూనెలు, చెప్పులు, ఇతరత్ర వస్తువులు వెంటనే ఇవ్వాలని, ఇన్స్యూరెన్స్, పి ఆఫ్, ఈ ఎస్ ఐ వంటి సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ కు వినతి పత్రం అందించారు. సమావేశం ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలు తమ పరిధిలో ఉన్న వాటినిపరిష్కరిస్తామని, వేతనాలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇచ్చేవిధంగా ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాగర్, రేఖ ఆంజనేయులు, సాయిలు, పద్మ, పోశెట్టి, గంగారాం, లక్ష్మి, గంగామణి, దీవెన, సునీత తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్‌లోని బిఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరికలు

### కండువా కప్పి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

### సంక్షేమ పథకాలకు అఖర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్**
నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం డిచ్పల్లి మండలం కమలాపూర్ గ్రామనికి చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొల్లసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొట్టాల బురన్న, కొట్టాల రమేష్, నల్ల బుచ్చన్న, గణేష్, వడ్ల గంగాధర్, ఇస్మాయిల్, వడ్డెన్న, సాయిలు, ఇబ్రహీం, అఫ్జల్, ఆరిఫ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల కలను నిజం చేస్తున్న ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు బి ఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని, ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కంచెటి గంగాధర్, డిచ్పల్లి సొసైటీ చైర్మన్ రామచందర్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు గొల్ల గోపాల్, మాజీ ఉపసర్పంచ్ ఆశారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రాజేందర్, డిసిసి డైరెక్టర్ ఎన్. రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు పడకల గదులు పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



జిల్లాలో రెండు పడక గదుల ఇళ్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. అంకాపూర్ తరహాలోనే జిల్లాలోని మిగిలిన అన్ని సెగ్మెంట్లలో అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేస్తామన్నారు. వీటి విషయంలో ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిందని అన్నారు. పూర్తయిన డబుల్ బెడ్రూం ఇళ్లతో పాటు అక్కడక్కడా వివిధ దశలలో నిర్మాణ పనులు పెండింగ్ లో ఉన్న రెండు పడక గదుల ఇళ్లను కూడా అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. పెండింగ్ నిర్మాణ పనులను లబ్ధిదారుల ఆధ్వర్యంలోనే పూర్తి చేసుకునేందుకు వెసులుబాటు కల్పిస్తూ, అందుకు అయ్యే వ్యయాన్ని నేరుగా లబ్ధిదారులకే అందించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి కూడా ఆయా నిర్మాణ దశలను అనుసరిస్తూ వెంటదివెంట బిల్లులను చెల్లిస్తున్నామని, వారం రోజుల వ్యవధిలోనే లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ అవుతున్నాయని గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి సొంతింటి కలను సాకారం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ సందర్భంగా అంకాపూర్ గ్రామంలో బీ.టీ రోడ్డు నిర్మాణం పనులకు ఎమ్మెల్యేలు, కలెక్టర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, హౌసింగ్ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పవన్ కుమార్, డీ.ఈ నివర్తి, ఆర్మూర్ ఎంపీడీఓ శివాజీ, తహసీల్దార్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఇబ్రహీంపేట్‌లో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

**టైమ్స్ ఆఫ్ వార్త -బాన్సువాడ**
బాన్సువాడ మండలం ఇబ్రహీంపేట్ గ్రామంలో 25 రోజుల క్రితం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం చూపుడు వేలును గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో విగ్రహానికి మరమ్మత్తులు చేసి, రంగులు వేయించారు. డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకుల పిలుపు మేరకు వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు లిలిపిట్ల శ్రీధర్‌లిలి గ్రామానికి విచ్చేశారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లి"విగ్రహాల ధ్వంసం అనేది క్షమించరాని నేరం. ఇటువంటి చర్యలను ప్రజలు, ప్రభుత్వం, పోలీసులు ఉక్కుపాదంతో అణచివేయాలి. మనమంతా కుల, మత భేదాలు మరిచి కలిసికట్టుగా ఉండాలి. ఈర్ష్య, ద్వేషాలకు తావు లేకుండా మర్యాద పూర్వకంగా ఒకరినొకరు గౌరవించుకోవాలి"లి అని పిట్ల శ్రీధర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉద్దెర హనుమాన్లు, మంత్రి గణేష్, వెంకట్ రెడ్డి, సాయిలు యాదవ్, రాజారెడ్డి, బండి సాయిలు, పండరి, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంగారు మైసయ్య, డివిజన్ అధ్యక్షుడు దేశాయ్ పేట్ బిచ్కుంద ప్రశాంత్ కుమార్, గైని రవి, తాడ్కోల్ మాజీ సర్పంచ్ రాజు, మన్నె చిన్న సాయిలు, మల్లూరు సాయిలు, విజయ్, న్యాలకంటి గంగాధర్, పరిమళ సాయిలు, పోచారం మోహన్, వాగుమారే మారుతి (ఆర్టీసీ), పోతురాజు సాయిలు, శ్రీకాంత్, గ్రామ మాల మహానాడు నాయకులు చెట్లూరు పెద్ద సాయిలు, బేగరి మొగులయ్య, గుప్తా సాయిలు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు బోల్తా... ఏడుగురు బౌద్ధ సన్యాసుల మృతి

కొలంబో: వాయువ్య శ్రీలంకలో బుధవారం రాత్రి కేబుల్‌ఆపరేటెడ్ రైలు బండి బోల్తాపడి భారతీయ బౌద్ధ సన్యాసితోపాటు మొత్తం ఏడుగురు బౌద్ధ సన్యాసులు మృతి చెందారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. కొలంబోకు 125 కిమీ దూరంలో నికవేరతీయ లోగల అటవీ బౌద్ధ మఠం వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఈ మఠానికి ప్రపంచ వ్యాప్తంగా బౌద్ధ సన్యాసులు ధ్యానం ఆచరించడానికి వస్తుంటారు. మృతుల్లో ఒక భారతీయుడు, రష్యన్, రొమానియన్ ఉన్నారు. గాయపడిన ఆరుగురిలో నలుగురి పరిస్థితి క్లిష్టంగా వాయువ్య శ్రీలంకలో బుధవారం రాత్రి కేబుల్‌ఆపరేటెడ్ రైలు బండి బోల్తాపడి భారతీయ బౌద్ధ సన్యాసితోపాటు మొత్తం ఏడుగురు బౌద్ధ సన్యాసులు మృతి చెందారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు.

## వైభోవంగా అమ్మవారి పల్లకి సేవ

**టైమ్స్ ఆఫ్ వార్త- మాక్లూర్**



అమ్మవారి పల్లకి సేవ శుక్రవారం కనుల పండుకగా వైభోవంగా జరిగింది. శవన్నవరాత్రుల సందర్భముగా యువజన సంఘంవారు, గ్రామ నడిబొడ్డున నెలకొల్పిన దుర్గామాత మండపం నుండి, బస్ స్టాండ్ శుభాష్ నగర్ వరకు, దుర్గ మాలదారణ స్వాములు, నవదుర్గమాత ఉత్సవవిగ్రహాన్ని పల్లకిలోఉంచి,ఊరేగించారు. పల్లకిని రంగురంగుల పూలతో అలంకరించారు. మహిళలు యుతులు, పెద్దఎత్తున పాల్గొని మంగళహారతులతో అమ్మవారి పల్లకి సేవ కార్యాక్రమంలో పాల్గొన్నారు.మాలధారణ స్వాములు అమ్మవారినామాలతో పాటలు పాడుతూ, అమ్మవారి పల్లకిని భుజాలపైఉంచి ఊరంత పల్లకి సేవ నిర్వహించారు.కమిటి సభ్యులు నర్సయ్య,నరేష్, విష్ణుగౌడ్, అనీల్ గౌడ్, రత్నాకర్, అనీల్, సందీప్, మనోహర్,సాయి ప్రదీప్, గురుస్వామి తో మాలదారణ స్వాములు, కండువదారణ స్వాములు,సివిల్ స్వాములు పెద్ద సంఖ్యలో మహిళలు, యువతి, యువకులు, పాల్గొన్నారు. బాలికలు దాండియా చూరులను ఆకట్టుకున్నయి.

## జిల్లాలోని 73 మద్యం దుకాణాలకు గెజిట్ నోటిఫికేషన్ జారీ

### జిల్లా ఆబ్కారీ - మద్య నిషేధ శాఖ అధికారి కెజి నందగోపాల్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జిల్లా పరిధిలోని 73 మద్యం దుకాణాలకు 2025- 27 సంవత్సరానికి గాను గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని జిల్లా ఆబ్కారీ - మద్య నిషేధ శాఖ అధికారి కెజి నందగోపాల్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మద్యం దుకాణాలు స్లాబ్ ల వారీగా 50 లక్షల రూపాయలు 15. 55 లక్షల రూపాయలు 17.60 లక్షల రూపాయలు 13. 65 లక్షల రూపాయలు 28 లుగా నిర్ణయించడం జరిగిందని, 6 షెడ్యూల్ తెగల దుకాణాలు, 10 షెడ్యూల్డ్ కులాల వారికి, 6 గౌడ కులస్తులకు కేటాయించడం జరిగిందని తెలిపారు. 21 సంవత్సరాలు పైబడిన వారు, ఎక్సైజ్ రెవెన్యూ బాకీ లేనివారు, కోర్టులలో దివాలా దారిగా పేర్కొనబడని వారు, గౌడ, షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల వారుగా రాష్ట్ర ప్రభుత్వం చేరీ చేయబడిన సర్టిఫికెట్లు గల వారు అర్హులని తెలిపారు. సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 18 వరకు అన్ని ప్రభుత్వ పని దినాలలో కార్యాలయం పని వేళలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో గల సన్ షైన్ సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్, హైదరాబాద్ లోని కమిషనర్, ఆబ్కారీ - మద్య నిషేధ శాఖ కార్యాలయంలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని వివరించారు. అక్టోబర్ 23న ఉదయం 11 గంటలకు నస్పూర్ పోలీస్ స్టేషన్ సమీపంలోని పివిఆర్ గార్డెన్స్ లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 3 లక్షల రూపాయలుగా దరఖాస్తు రుసుము నిర్ధారించడం జరిగిందని, ఆసక్తి గల వ్యక్తులు ఒక ఏ4 దుకాణానికి ఎన్ని దరఖాస్తులు అయినా సమర్పించవచ్చునని తెలిపారు. జిల్లా కలెక్టర్, దరఖాస్తుదారుల సమక్షంలో వీడియో రికార్డింగ్ ద్వారా నిష్పక్షపాత పద్ధతిలో ఎంపిక ప్రక్రియ విధానంతో జరుగుతుందని, ఒక వ్యక్తి ఒకటి కన్నా ఎక్కువ దుకాణాలను పొందే వెసలు బాటు కల్పించడం జరిగిందన్నారు. బ్యాంకు గ్యారంటీ విషయంలో మార్పులు చేయడం, లైసెన్స్ ఇన్స్టాల్మెంట్




విషయంలో మార్పులు చేయడం, కేటాయింపు పద్ధతిలో ఆసక్తికర మార్పులు చేయడం జరిగిందని, లైసెన్స్ రుసుము 6 ఇన్స్టాల్మెంట్లకు పెంచడంతో బ్యాంకు వారంటీని సమర్పించే విషయంలో వెసలు బాటు కలిగించడం, కావలసిన పెట్టుబడి మొత్తాన్ని 25 శాతానికి తగ్గించడం జరిగిందన్నారు. అన్ని ఏ4 మద్యం దుకాణాలు వాక్ ఇన్ స్టోర్స్ గా బదలాయించుకునేందుకు వీలు కల్పించడం జరిగిందని, ఈ స్టోర్ లో అన్ని లిక్కర్ సంబంధిత వస్తువులను ఉంచవచ్చునని, పర్మిట్ రూమ్స్ విధానం కొనసాగించబడుతుందని తెలిపారు. దరఖాస్తు తో పాటు 3 కలర్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, స్వీయ ధ్రువీకరణ చేసిన పాన్ కార్డు, ఆధార్ కార్డు ప్రతులు, కుల ధ్రువీకరణ పత్రం గౌడ, షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల దుకాణాలకు దరఖాస్తు తో పాటు సమర్పించాలని తెలిపారు.

TIMES OF VARTHA (27-09-2025)mA_times of varha main (13-2).qxd 9/27/2025 6:45 AM Page 7

ట్రైమ్స్ ఆఫ్ వార్త
since 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ప్రతీక

## రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

## రామగుండం కమీషనరేట్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**ట్రైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.**



మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక చాకలి ఐలమ్మ అని, మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. తెలంగాణ వీర వనిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద ఏర్పాటు చేసిన ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, పెత్తందార్ల దురాగతాలను,ఆనాటి నిరంకుశ రజాకార్లకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ , ఏఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ లు భీమేష్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# హిందీ భాషా పక్షోత్సవాలు ముగింపు

## ప్రశంస పత్రాలను అందించిన ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ట్రైమ్స్ ఆఫ్ వార్త**

కేంద్రీయ విద్యాలయంలో ఈ నెల 12 నుంచి 26 వరకు హిందీ సాహిత్య పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు చిత్రలేఖనం, హిందీ సాహిత్యం, కవితా పాఠ్,తదితర అంశాలపై విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులకు యోగ్యత ప్రశంస పత్రాలను ప్రిన్సిపాల్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందీ పక్షోత్సవాలు (పఖ్వాడ) కేంద్రీయ విద్యాలయంలో ఘనంగా జరిగాయని ఆయన అన్నారు. హిందీ భాషా ఔన్నత్యాన్ని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# ఇబ్రహీంపేట్‌లో అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం

**ట్రైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ:**



ఇబ్రహీంపేట్ గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం ఘనంగా క్షీరాభిషేకం నిర్వహించారు. ఇటీవల గుర్తు తెలియని దుండగులు విగ్రహం చూపుడు వేలిని ధ్వంసం చేయడంతో, మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో విగ్రహానికి మరమ్మతులు చేసి కలర్ చేయించారు. ఈ కార్యక్రమానికి బాన్సువాడ డీఎస్పీ లిలివిట్టల్ రెడ్డిలిలి, సీఐ లిలిఅశోక్‌లిలి, గ్రామ ప్రజాప్రతినిధులు, పెద్దలు, అంబేద్కర్ సంఘ నాయకులు హాజరయ్యారు. త్రిశరణ, పంచశీల పూజ అనంతరం అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాలలు అర్పించారు. అనంతరం గ్రామ పెద్దలు పోలీసు అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఎస్పీ విట్టల్ రెడ్డి మాట్లాడుతూ మహనీయుల విగ్రహాల జోలికి వచ్చే దుండగులు, అల్లరి మూకలు ఎవరైనా రౌడీషీట్ ఓపెన్ చేసి బొక్కలో వేస్తాం" అని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు లిలినారాయణరెడ్డి, ఉద్దెర హనుమాన్లు, మంత్రి గణేష్, వెంకట్ రెడ్డి, సాయిలు యాదవ్, రాజారెడ్డి, బండి సాయిలు, పండరిలిలి, అంబేద్కర్ సంఘ నాయకులు లిలిబంగారు మైసయ్య, ప్రశాంత్ కుమార్, గైని రవి, తాడ్కోల్ రాజు, మన్నే చిన్న సాయిలు, మల్లూరు సాయిలు, విజయ్, న్యాలకంటి గంగాధర్, పరిమళ సాయిలు, పోచారం మోహన్, వాగుమారే మారుతి, పోతురాజు సాయిలు, శ్రీకాంత్‌లిలి, గ్రామ మాల మహానాడు నాయకులు లిలిచెట్లూరు పెద్ద సాయిలు, బేగరి మొగులయ్య, గుప్తా సాయిలు, లక్ష్మణ్‌లిలి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ..



**ట్రైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన దీరవంత చాకలి ఐలమ్మ 130వ జయంతిని సందర్భంగా పెద్ద మల్లారెడ్డి లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# బాన్సువాడలో టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ సంస్థ బ్రాంచ్‌ను ప్రారంభించిన పోచారం

**ట్రైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ**



బాన్సువాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ వారి బాన్సువాడ శాఖ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఈ సందర్భంగా గత కొన్ని రోజుల క్రితం టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ లో కోటగిరి నరేష్ పాలసీ తీసుకొని అనారోగ్యంతో మృతి చెందడం వలన వారి కుటుంబ సభ్యులు ఎర్రటి లక్ష్మీకి 14 లక్షల 75 వేల రూపాయల టాటా ఏఐఏలైఫ్ ఇన్సూరెన్స్ చెక్కును అందించిన పోచారం. టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బాన్సువాడ ఫైనాన్సియల్ సర్వీసెస్ ఏరియా మేనేజర్ టి. లక్ష్మణ్ ,బ్రాంచి మేనేజర్ఆకులభాగ్య లక్ష్మికి పోచారం శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలోబాన్సువాడ పట్టణ, నసురుల్లాబాద్ మండలనాయకులు,ప్రజాప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఐలమ్మ 130 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి..

**ట్రైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన దీరవనిత చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని తాడ్కోల్ రోడ్డులో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. ఈకార్యక్రమంలో బాన్సువాడపట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, రజకసంఘాల ప్రతినిధులు,మహిళలు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటా..

## ఎంపీ సురేష్ షట్కర్



**ట్రైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నిజమైన కార్యకర్తలకు అండగా నిలుస్తానని జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్ పేర్కొన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, రుద్రూర్మాజీ సర్పంచ్ ఇందూరి చంద్రశేఖర్, పీసీసీ డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డిశుక్రవారం ఎంపీని కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఎంపీ ఎన్నికల్లో కష్టపడి శ్రమించిన ప్రతికార్యకర్తకు గుర్తింపు,సముచితస్థానంకల్పిస్తామని హామీ ఇచ్చారు. బాన్సువాడ నియోజకవర్గంలోనిబద్ధత కలిగిన కాంగ్రెస్కార్యకర్తలుఉన్నారని,ఎవరికీ టికెట్ వచ్చినా తాము పార్టీ కోసం పనిచేయడమే ధ్యేయమని చంద్రశేఖర్, రాజారెడ్డి ఎంపీదృష్టికి తీసుకువచ్చారు. అలాంటినిస్వార్థ కార్యకర్తలనుకాపాడాలని వారు కోరారు. పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసేప్రతికార్యకర్తనుఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తానని ఎంపీ సురేశ్ షెట్కార్ తెలిపారు.

# రక్తదాన శిబిరం గురించి అత్యవసర ప్రకటన

**ట్రైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**




బాన్సువాడ కమ్యూనిటీ మీడియా సెంటర్ నందు శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ మీడియేషన్ వాలంటర్ అయ్యాల సంతోష్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కోర్ట్ లో గల అడ్వకేట్ హాల్ నందు 27శనివారం ఉదయం 11 గంటలకురక్తదానశిబిరంతెలంగాణ హై కోర్ట్ న్యాయమూర్తి నర్సింగ్ రావు నందికొండ ప్రారంభించడం జరుగుతుంది. రక్తదానం చేసిన వారికితెలంగాణహైకోర్టున్యాయమూర్తి నందికొండ నర్సింగారావు చేతులమీదుగా అభినందన పత్రాలు పంపిణీ చేయబడతాయి. రక్తదానం వల్ల ముగ్గురిప్రాణాలకుప్రాణం పోసినవారైవుతారు. అందుకని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడంలో బాన్స్వాడ డివిజన్, ఎల్లారెడ్డి, కామారెడ్డి డివిజన్ లలో కమ్యూనిటీ మెడిటేషన్వాలంటర్లు, పారా లీగల్ సర్వీస్ వాలంటర్లు, విద్యార్థులు,యువత ఇతరులు అందరూ స్వచ్ఛందంగా పాల్గొని రక్తదాన శిబిరంను విజయవంతం చేయాల న్నారు. ఈకార్యక్రమంలోకమ్యూనిటీమీడియావాలంటీర్ లు రామకృష్ణారెడ్డి, అహ్మద్హుస్సేన్, తదితరులు, పాల్గొన్నారు.

# శ్రీ లలిత దేవిగా దర్శనమిచ్చిన శ్రీ కనక దుర్గాదేవి అమ్మవారు

**ట్రైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సంగమేశ్వర్ కాలనీలో కొలువుదిరిన శ్రీ కనకదుర్గ దేవి అమ్మవారు శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం నాడు శ్రీ లలిత దేవి ( స్కంద మాత ) గాభక్తులకు దర్శనం ఇచ్చారు. 22న ప్రారంభమైన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ రెం డో తేదీవరకుకొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర్ కాలనీ శ్రీ కనక దుర్గా దేవి ఆలయం తో పాటు సరస్వతి ఆలయం, శ్రీ కోట దుర్గమ్మ ఆలయం, సంతోషిమాత ఆలయాలలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొన సాగుతున్నాయి . ఉదయాన్నే అమ్మవారి మూలవిరట్టుకు జలాభిషేకం, పంచామృతాభిషేకం, చేపట్టి అందంగా అలంకరించి, అమ్మవారికి ఇష్టమైన నైవేద్యం సమర్పించి, ధూప, దీప,నైవేద్యాలు సమర్పించి, హారతులు ఇచ్చారు. ఒడిబియ్యం నీ సమర్పిస్తున్నారు . అనంతరంయజ్ఞంనిర్వహిస్తున్నారు. శ్రీ కనక దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త పోచారం ప్రేమల ౨-శంభు రెడ్డి ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం భక్తులకు, భవానీ మాల ధరించిన దీక్ష స్వాములకు, అన్న ప్రసాదం వితరణ చేశారు. సాయంత్రం పుష్పాభిషేకం చేపట్టి సామూహిక లలిత, విష్ణు, సహస్రనామం చేపట్టారు. అనంతరం మహిళలచే దాండియా కోలాటం ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయ కమిటీ ప్రతినిధులు, మహిళలు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు,తదితరులు,పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు సభ్యుల ముఠా అరెస్ట్

## 750 గ్రాముల గంజాయి, నగదు, ఆటో స్వాధీనం

## మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి

**ట్రైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమంగా విక్రయిస్తున్న ముగ్గురు సభ్యుల ముఠాను అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ.15,000ల విలువగల 750 గ్రాముల గంజాయి, వెయ్యి రూపాయల నగదు, ఆటో, మూడు స్మార్ట్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని సిఐ కార్యాలయంలో పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామగుండం టాస్క్ ఫోర్స్ టీం, పట్టణ పోలీసులు శుక్రవారం పట్టణంలోని టోల్ ప్లాజా వద్ద గల రెస్ట్ ఏరియాలో నిఘా ఏర్పాటు చేయగా, కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా ఈజ్ గావ్ గ్రామానికి చెందిన గంజాయి విక్రయ దారుడు తరుణ్ సర్కార్ జిల్లాలో కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని తిలక్ నగర్ చెందిన షేక్ అజీజ్, వనం సాయికృష్ణ అను ఇద్దరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తూ ఉండగా, పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. విచారణలో వారు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో తరుణ్ సర్కార్ ఒడిస్సా నుండి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, మంచిర్యాల ప్రాంతంలోని యువకులకు అధిక ధరకు విక్రయిస్తున్నట్లు నేరం అంగీకరించారన్నారు. అదే విధంగా షేక్ అజీజ్, వనం సాయికృష్ణ లు గంజాయికి బానిసలై, తమ వ్యసనాలకు, జల్సాలకు డబ్బు సంపాదించేందుకు తరుణ్ సర్కార్ నుండి గంజాయి కొని, స్థానికంగా అమ్మాలని పథకం వేసుకున్నామని తమ నేరాన్ని అంగీకరించారన్నారు. నిందితుల నుండి 15000 రూపాయల విలువ గల 750 గ్రాముల గంజాయి, వెయ్యి రూపాయల నగదు, ఆటో, మూడు స్మార్ట్ ఫోన్లు లను స్వాధీనం చేసుకొని, వారిని అదుపులోకి తీసుకోవడం జరిగింది తెలిపారు. ముగ్గురు నిందితులలో తరుణ్ సర్కార్, షేక్ అజీజ్ లపై గతంలో సైతం గంజాయి కేసులు ఉన్నాయన్నారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, గంజాయి, ఇతర మత్తుపదార్థాలపై నిఘా చాలా కఠినంగా ఉందని, గంజాయి అమ్మినా, రవాణా చేసినా, వినియోగించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. యువత ఇలాంటి మత్తు పదార్థాలకు ఆకర్షితులై, తమ విలువైన జీవితాన్ని, కుటుంబాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి వంటి వ్యసనాలు శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా చిత్తు చేస్తాయని తెలిపారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని సూచించారు. గంజాయి అమ్మకం, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ప్రజల సహకారంతో మన సమాజాన్ని, ముఖ్యంగా మన యువతను ఈ మహమ్మారి నుండి కాపాడుకుందామని పిలుపునిచ్చారు. గంజాయి రహిత సమాజంగా మార్చేందుకు మా ప్రయత్నం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. పట్టుబడిన ముగ్గురు నిందితులపై ఎన్డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మయ్య, కానిస్టేబుల్ గోపాల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

TIMES OF VARTHA (27-09-2025)mA_times of varha main (13-2).qxd 9/27/2025 6:45 AM Page 8



# టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు సన్మానం



### టీఎన్జీవో భవన శంకుస్థాపన, బతుకమ్మ వేడుకలకు ఆహ్వానం

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జిల్లాకు జల సంరక్షణంలో జల్ సంచయ్ జన్ భగీదారి అవార్డుకు ఎంపికైన సందర్భంగా జిల్లాకు అరుదైన గౌరవం కోసం కృషి చేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో టీజీఈజేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, మొక్కను అంద జేశారు. జల సంరక్షణలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన జాతీయ జల్ సంచయ్, జన్ భగీదారి అవార్డు కు దక్షిణ భారత దేశం నుండి జిల్లా ఎంపిక అయినందుకు హ ర్షం వ్యక్తం చేశారు. దీనిపై కృషి చేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ని జిల్లా టీజీఈజేఏసీ చైర్మన్ గడియారం శ్రీహరి, సభ్యులు అభినందించారు. జిల్లా కేంద్రంలో టీజీఈజేఏసీ, టీఎన్జీవో యూనియన్ రాష్ట్ర చైర్మన్, కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే టీఎన్జీవో యూనియన్ భవన శంకుస్థాపన, సద్దుల బతుకమ్మ వేడుకలకు జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ ను సతీసమేతంగా హాజరు కావాలని టీజీఈజేఏసీ చైర్మన్ గడియారం శ్రీహరి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపు, కేంద్ర కార్యదర్శి పొన్న మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు జాడి రామ్ కుమార్, తంగళ్లపల్లి తిరుపతి, రాజేందర్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నాగుల గోపాల్, అజయ్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి సునీత కార్యవర్గ సభ్యులు విజయ, అశోక్, గంగారం, సురేష్ లు పాల్గొన్నారు.

# వీరనారి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పురుషోత్తం నాయక్, రజక సంఘాల నాయకులతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, తెలంగాణ విముక్తి ఉద్యమంలో నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందేందుకు సాగుతున్న పోరు ఐలమ్మ చేరికతో అణగారిన వర్గాల అభ్యున్నతి, భూమి కోసం, భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటంగా రూపుదాల్చిందని, వీర వనిత చిట్యాల చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి దిశానిర్దేశం చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిపిందని, బడుగు, బలహీన వర్గాల కోసం, దుక్కి దున్నే వాడిదే భూమి అనే నినాదంతో భూస్వాములకు, రజాకార్ల అఘాయిత్యాలకు, ఆగడాలకు ఎదురు నిలిచిందని తెలిపారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం గౌడ కులస్తులకు కాటమయ్య రక్షా కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం, రజక వృత్తిదారుల సంఘం ప్రతినిధులు, సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# చిన్న గూడూరులో ఐలమ్మ జయంతి వేడుకలు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త**
చిన్న గూడూరు మండల కేంద్రంలోని దశరది సెంటర్‌లో చాకలి ఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు పసునది విజయ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు జంపాల చక్రధర్, తెలంగాణ ఉద్యమకారులు చిత్తరి సోమన్న, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు చందలాలు నాయక్, టీజేఏసీ మండల కన్వీనర్ గాడిపల్లి అనిల్, కాంగ్రెస్ యువనేతలు గాడిపల్లి జీవన్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్యం రమేష్, నాయకులు గాడిపల్లి సుమన్, గుగ్గిల సతీష్, పోల్కం నాగన్న, యాకూబ్, రవి, పేరం కృష్ణ, మండల శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు. వేడుకల్లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

# ప్రభుత్వ కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర ఇంటర్మీడియట్ కమీషనర్ సూచన మేరకు శుక్రవారం కళాశాలలో పేరెంట్స్, టీచర్స్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థుల మానసిక ఆరోగ్య హెల్ప్ లైన్ కోసం టెలి మానస్ కార్యక్రమం నిర్వహించబడుతుందని, అదేవిధంగా హార్ట్ ఫుల్ ఎక్స్పిరియన్స్ లైఫ్ పొటాన్షియల్ (హెల్ప్) కార్యక్రమంతో విద్యార్థులకు ధ్యానం, లైవ్ స్కిల్స్ నేర్పించడం జరుగుతుందని వివరించారు. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు ఆంటీ డ్రగ్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కళాశాలలో స్టూడెంట్ కౌన్సిలర్లగా జీ శ్రీనివాస్, సిహెచ్ చంద్రకాంత్ లు విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారన్నారు. ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీతో విద్యార్థులకు ఉచిత ఎంసెట్,




నీట్, జెఈఈ, క్లాట్ వంటి పోటీ పరీక్షలకు ఆన్లైన్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కళాశాలలో ఫైర్ సేఫ్టీ పరికరాలు, తరగతి గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్ష నిర్వహణకు ల్యాబ్ సామాగ్రి కొరకు ప్రభుత్వం 20 వేల రూపాయలు నిధులు మంజూరు చేసిందని, అదేవిధంగా విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించడానికి క్రీడా సామాగ్రి కొరకు పదివేల రూపాయలు మంజూరు చేసిందని వివరించారు. కళాశాలలో మౌలిక వసతుల కొరకు కళాశాలకు ప్రభుత్వం 16 లక్షల 65 వేల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు పూర్తిగా వినియోగించుకొని, కళాశాలకు విధిగా హాజరై, మంచి ఉత్తీర్ణత శాతాన్ని తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ప్రారంభం కానున్న ఏటీసీ కేంద్రం

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**




పట్టణంలో నూతనంగా నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ని శనివారం రాష్ట్ర మంత్రులచే ప్రారంభించడం జరుగుతుందని పట్టణ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ జి దేవానంద్, టిజిఐఐసి జోనల్ మేనేజర్ వై మహేశ్వర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ శాఖ, కర్మాగారాల, భూగర్భ శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రారంభించి, సభాధ్యక్షత వహిస్తుండగా, రాష్ట్ర పర్యాటక, అబార్కీ, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ దండే విఠల్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, కార్మిక ఉపాధి శాఖ కర్మాగారాల ప్రిన్సిపల్ కార్యదర్శి ఎం దాన కిషోర్,టిజిఐఐసి వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె శశాంక్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, కార్మిక ఉపాధి శిక్షణ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎస్వికే నగేష్, వరంగల్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ జి సీతారాములు, టి గేట్ ప్రత్యేక అధికారి, ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ ఎస్ రాజా,టాటా టెక్నాలజీస్ గ్లోబల్ హెడ్ ప్రెసిడెంట్ సుశీల్ కుమార్ నువ్వు హాజరవుతున్నారు అన్నారు పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# కల్తీ మధ్యాన్ని నిరోధించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**




రానున్న దసరా పండుగను దృష్టిలో పెట్టుకొని కల్తీ మద్యం ఏరులై పారే అవకాశం ఉన్నందున నిఘాను మరింత పటిష్టం చేసి, కల్తీ మద్యాన్ని నిరోధించాలని బహుజన్ సమాజ్ పార్టీ మంచి ర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ కోరారు. ఈమేరకు శుక్రవారం నస్పూర్ లో గల సమీకృత కార్యాలయ భవన సముదాయంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేం ద్రప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా మద్యపాన నిషేధ, అబ్కారీ శాఖ అధికారి కేజీ నందగోపాల్ వినతి పత్రం అందజేశారు. అనంతరం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ , మద్యం వినియోగదారులకు నాణ్యమైన మద్యాన్ని అందించాలన్నారు. జిల్లాలో అనుమానిత కల్తీ మద్యాన్ని విక్రయించే వారిపై , కల్తీ గుడుంబా తయారీపై, ముడి సరుకు విక్రయదారులపై నిఘా పెట్టాలని సూచించారు. జిల్లాలో విచ్చలవిడిగా పుట్టుకొచ్చిన బెల్ట్ షాపులను కట్టడి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ దాగం శ్రీనివాస్, కుమ్మరి కృష్ణ చైతన్య లు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయంలో బతుకమ్మ సంబరాలు

### అంబురాన్ని అంటిన సంబురాలు.. బతుకమ్మను పేర్చిన విద్యార్థినులు

### వీక్షించిన పారశాల ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్

### తెలంగాణ సంస్కృతిని కొనియాడిన ప్రిన్సిపాల్

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శుక్రవారం కేంద్రీయ విద్యాలయంలో తెలంగాణ బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. కేంద్ర ప్రభుత్వ పరిధిలో విద్యాలయాలు ఈ నెల 27 నుంచి వచ్చే నెల 6 వరకు బతుకమ్మ పండుగ సందర్భంగా 10 రోజుల పాటు పాఠశాల కు సెలవులు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో 1 నుంచి 10 వరకు విద్యార్థినులు తరగతి గదుల్లో బతుకమ్మ లను పేర్చి ఆట,పాట లతో సంబురాలు జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ఓ నిదర్శనంగా నిలుస్తోంది అని అన్నారు. వివిధ రకాల పూలను సమకూర్చి ఒకే చోట చేరి మహిళలు బతుకమ్మ గా తిర్చిదిద్ది ఆ పూలను దైవంగా భావించి ఆరాధించే సంస్కృతి గొప్పదని ప్రిన్సిపాల్ కీర్తించారు. తెలంగాణ జానపద గీతాలు, గేయాలు, చారిత్రాత్మక ఆధారాలు అనుగుణంగా ఉంటాయని అన్నారు. ఇక్కడ పండుగ పద్ధతులను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# 42 శాతం బీసీ రిజర్వేషన్లపై జీవో జారీ

మొదటి పేజీ తరువాయి)..

స్థానిక ఎన్నికల నిర్వహణపై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని శాఖలతో ఉన్నతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసింది. శనివారం ఉదయం 11 గంటలకు దీన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ, పంచాయతీరాజ్‌శాఖ ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొంటారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చర్చిస్తారు. అదేరోజు సాయంత్రంగానీ, ఆదివారం గానీ రాష్ట ఎన్నికల సంఘం అధికారులు మీడియా సమావేశాన్ని నిర్వహించి నోటిఫికేషన్‌ను అధికారికంగా విడుదల చేసే అవకాశముంది.

జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ పదవులకు రిజర్వేషన్లు ఖరారు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను వర్తింపజేస్తూ జీవో నెంబర్ 41ని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జారీ చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్ల కోసం మార్గదర్శకాలు జారీ చేసింది. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ పదవులకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను 2011 జనాభా లెక్కలను ప్రామాణికంగా తీసుకుంటున్నట్టు, ఎస్ఈఈఈపీసీ నివేదిక ప్రకారం బీసీ రిజర్వేషన్లను అమలు చేయనున్నట్టు వెల్లడించింది.

# ప్రతి మహిళకు బతుకమ్మ చీరలను ఇవ్వాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



బతుకమ్మ చీరలను రాష్ట్ర మహిళలందరికీ దసరా కానుకగా ఇవ్వాలని జిల్లాలోని తాండూర్ మండల సిపిఐ కార్యదర్శి కొండు బానేష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ప్రజలకు అందించే ప్రతి పథకంలో కొర్రీలు పెట్టడం మంచిది కాదని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ కానుకగా మహిళలకు ఇస్తున్న చీరలను. తెలంగాణలోని మహిళలందరికీ ఇచ్చి, మహిళలందరిని గౌరవించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం మహిళ సంఘాల సభ్యులకు మాత్రమే చీరలను పంపిణీ చేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుందని, ఇది ఎంత మాత్రం సరైనది కాదని తెలిపారు. కొంతమంది మహిళలకు ఇవ్వకుండా ఉండటం ఒకరకంగా వారిని అవమానించడమేనని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన తప్పిదాన్ని గుర్తించి, రాష్ట్రంలోని మహిళలందరికీ దసరా కానుకగా చీరలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కొంతమందికి ఇస్తే లాభం కంటే ప్రభుత్వానికి నష్టం ఎక్కువగా జరుగుతుందని ఈ విషయాన్ని ప్రభుత్వం గమనించాలని సూచించారు.

# ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జిల్లాలో కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుండి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతున్నందున అధికారులు నీటి మట్టం స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నీటిమట్టం స్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున ఏర్పడే వరద పరిస్థితులను సమీక్షించాలని తెలిపారు. ప్రాజెక్టులోకి చేరుతున్న వరద నీటిమట్టంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజారక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

TIMES OF VARTHA (27-09-2025)mA_times of varha main (13-2).qxd 9/27/2025 6:45 AM Page 9



## నల్గొండ - రంగారెడ్డి మదర్ డెయిరీ డైరెక్టర్ల ఎన్నికల్లో

# కాంగ్రెస్‌లో భగ్గుమన్న విభేదాలు?

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ దూషణ పర్వం
- బంధుత్వం కోసం కాంగ్రెస్‌ని బలి చేయొద్దు?
- ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, యాదాద్రి డిసిసి అధ్యక్షుడు సంజీవరెడ్డిలు రాజకీయ వ్యభిచారం చేస్తున్నారంటూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తీవ్ర ఆరోపణలు
- కాంగ్రెస్ పార్టీ ద్రోహులు బీర్ల, అండేం అంటూ మీడియా సమావేశంలో దుమ్మెత్తి పోసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్
- పార్టీలో వాక్ స్వాతంత్రం అంటే బహిరంగంగా ఒక్కరికి ఒకరు దూషించుకోవడమా? క్యాంపులో 250 పాల చైర్మన్లు
- నోరు పారేసుకున్న ఎమ్మెల్యే తుంగతుర్తి.. ప్రవీణ్ రెడ్డి అవుట్?





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి

మూడు నెలల నుండి రైతులకు చెల్లించాల్సిన రూ.20 కోట్లు, రూ.35.15కోట్లు బ్యాంకు రుణాలు చెల్లించలేక సత్త మత్తమౌతున్న నల్లగొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘానికి ఖాళీ ఐన ముగ్గురు డైరెక్టర్ల ఎన్నిక కాంగ్రెస్ పార్టీలో చిచ్చు రేపుతుంది. బీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ అధిష్టానం బొంద పెట్టాలనుకుంటున్న తరుణాన యాదాద్రి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, డిసిసి అధ్యక్షులు అండేం సంజీవరెడ్డిలు కాంగ్రెస్‌ను బొంద పెట్టాలను కుంటూ రాజకీయ వ్యభిచారం చేస్తున్నారంటూ తుంగతుర్తి ఎమ్మెల్యే యాదాద్రి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తీవ్రంగా విమర్శలు చేసి చరిత్ర సృష్టించారు. పాల సంఘం ఎన్నికల్లో బీఆర్ఎస్ డైరెక్టర్లు గెలిస్తే ఆలేరు ఎమ్మెల్యే రాజీనామా చేయాల్సిం దేనని, ఈ విషయాన్ని అధిష్టాం దృష్టికి తీసుకెళ్తానని ఆయన సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీలో వాక్ స్వాతంత్రం అంటే బహిరంగంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఒకరిపై ఒకరు దూషించు కోవడమా అంటూ పాల సంఘాల చైర్మన్లు, పాల ఉత్పత్తిదారులు అవ్వాక్కైపోతున్నారు. సమస్యలుంటే అంతర్గత సమావేశాలు ఏర్పాటు చేసుకుని చర్చించుకోవాలె తప్ప బహిరంగ విమర్శలు ఏంటని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ వ్యవహార శైలిపై కాంగ్రెస్ అభిమానులు ప్రశ్నిస్తున్నారు. భువనగిరిలో మీడియా సమావేశం పెడితే స్థానిక నాయకులకు సమాచారం ఇవ్వకుండా మోత్కూరు, గుండాల, తన నియోజకవర్గానికి చెందిన నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి జిల్లా డిసిసిపై విమర్శలా? అంటూ అధిష్ఠానికి ఫిర్యాదు చేస్తున్నారూ. ఇదిలా ఉండగా 1986 లో తెలంగాణ పాల ఉత్పత్తిదారుల సంక్షేమం కోసం స్థాపించిన నార్మూల్ పాలకవర్గానికి ఎన్నికలు జరుగుతుంటాయి. 1992- 99 వరకు అప్పటి కాంగ్రెస్ నేత గుత్తా సుఖేందర్ రెడ్డి నార్మూల్ చైర్మన్ గా దీర్ఘకాలికంగా కొనసాగారు. నార్మూల్ లో ప్రతి సంవత్సరం, రెండు సంవత్సరాలకోసారి మూడు డైరెక్టర్ పదవులకు కాంగ్రెస్, టిఆర్ఎస్ అభ్యర్థులు పోటీ పడుతుంటారు. ప్రస్తుతం జరగబోవు మూడు డైరెక్టర్ పదవులకు 9 మంది అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు వేశారు. నామినేషన్లు వేసిన వారిలో కర్నాటి జయశ్రీ (బీఆర్ ఎస్) గంట రాధిక (కాంగ్రెస్) మోటె పూలమ్మ (కాంగ్రెస్) సుదగాని విజయ (బీఆర్ఎస్) మహిళా అభ్యర్థులు బరిలో ఉండగా ఆర్ లక్ష్మీ నరసింహారెడ్డి (బీఆర్ ఎస్) కె. ప్రవీణ్ రెడ్డి (కాంగ్రెస్) చందేళ్ళ భాస్కర్ గౌడ్ (టిఆర్ఎస్) శీలం వెంకట నరసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి లో పోటీపడుతున్నారు. వీరికి 308 మంది పాల ఉత్పత్తిదారుల సంఘాల చైర్మన్లు 3గురికి ఓట్లు వేసి గెలిపిస్తారు. ఆలేరు నియోజకవర్గంలో,140 మంది చైర్మన్ ఉండగా, 42 మంది భువనగిరి,33 నకిరేకల్, 21 తుంగతుర్తి, 22 మునుగోడు, 23 రంగారెడ్డి జిల్లాలతో పాటు, మిగతా సెంటర్లలో కలిపి 308 మంది పాల ఉత్పత్తిదారుల సంఘాల చైర్మన్లు ఎన్నికల్లో పాల్గొంటారు. ఇప్పటికే నష్టాల బాటలో పయనిస్తున్న నార్మల్‌ను రక్షించుకునేందుకు, పూర్వం నుండి అధికార పక్షం, ప్రతిపక్షాల నాయకులు కలిసి కాంప్రమైజ్ ఫేసెస్ (సీట్ల షేరింగ్ బేసెస్ గా ఎన్నికలు నిర్వహించబడేటివి. మేనేజ్మెంట్ ప్రతిష్టంగా ఉంటే నార్మూల్ అభివృద్ధి పరుచవచ్చు అన్న ఫార్ములాలో కొనసాగేది. ఇప్పటికిప్పుడు నార్మల్ రూ.35.15 కోట్ల బ్యాంకు రుణాలను చెల్లించలేని పరిస్థితులలో కొనసాగుతుంది. ఈ ఆర్థిక క్రైసెస్‌ను నివారించేందుకు గత ఫిబ్రవరి 7, 2025 న జరిగిన పాలకవర్గ సమావేశంలో చిట్యాలలో కలిగి ఉన్న 29 ఎకరాలు, మిర్యాలగూడలో కలిగిఉన్న 1.5 ఎకరాల భూమిని విక్రయిస్తే సుమారు 30 కోట్లు రూపాయలు వచ్చే అవకాశం ఉండగా వీటితో అప్పులు క్లియర్ చేయడం జరుగుతుందని అభిప్రాయాపడ్డారు. కాగా మాజీ డైరెక్టర్ అడ్డుపడి ఈ చర్యల వల్ల నార్మల్‌ను మూసివేయడానికి దారితీస్తుందన్న ఆరోపణలు వచ్చే అవ కాశం ఉందని గళం ఇప్పడంతో ప్రస్తుతానికి ఆ నిర్ణయాన్ని అప్పట్లో పాలకవర్గం వాయిదా వేసుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నార్మూల్‌ను రక్షించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటస్ మంజూరు చేయించుకోవడమా లేక, ఎన్‌డిడిబి మద్దతుతో కొనసాగించడం అన్న ఆలోచనలో నార్మూల్ పాలకవర్గం ఆలోచిస్తున్న తరుణాన మరో ప్రతి పాదనలు ముందుకొచ్చాయి. గతంలో నార్మూల్ కు చెందిన హయత్ నగర్ ప్లాంట్ సమీపంలోని 10 నుండి 15 ఎకరాల భూమిని విక్రయిస్తే ఆ సొమ్ముతో అప్పులు క్లియర్ చేయవచ్చు అన్న భావనలో పాలక వర్గం భావిస్తుంది. ఈ పరిస్థితులలో జరగబోవు మూడు డైరెక్టర్ల ఎన్నికలు ఫెయిర్‌గా జరిగితే మేనేజ్మెంట్ స్ట్రాంగ్ అవుతే, వారు తీసుకునే నిర్ణయాలతో సంస్థను అభివృద్ధి పరుచుకోవచ్చునన్న ఆలోచనలో ఉంది, ఒకవేళ ఎన్నికలకు పోతే ప్రతి అభ్యర్థి ఇరవైల నుండి రూ.50వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తుందని భావించిన పెద్దలు కాంగ్రెస్ నుండి ఇద్దరు, బీఆర్ ఎస్ నుండి ఒకరికి సీట్ల షేరింగ్ ప్రాతిపదికన సజవుగా ఎన్నికలు జరిపి నార్మూల్ ఎదుర్కొంటున్న క్రైసెస్ లను అధిగమించవచ్చునని కాంగ్రెస్ నాయకత్వం భావించింది. ఈ తృణాన తుంగతుర్తి ఎమ్మెల్యే మందులు సామెల్, అకస్మాత్తుగా శుక్రవారం భువనగిరి లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, యాదాద్రి కాంగ్రెస్ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి లపై ఏటువంటి ఆధారాలు లేకుండా వ్యక్తిగత విమర్శలు చేయడంతో ఎన్నికల సీన్ క్షణాలలో మారింది. తుంగతుర్తి ఎమ్మెల్యే విలేకరుల సమావేశం ఏర్పాటు చేయకముందు ప్రవీణ్ రెడ్డి వర్సెస్ శ్రీలం వెంకట నర్సిరెడ్డి మధ్య పోటీ ఉండేది కానీ అన్యోన్యంగా పరిటామాలు చోటు చేసుకోవడంతో ఆయన బలపరిచే ప్రవీణ్ రెడ్డి నార్మూల్ డైరెక్టర్ అయ్యే అవకాశాలను కోల్పోయారు. ఎవరి మీద అయితే విమర్శలు చేసి తన అభ్యర్థికి న్యాయం చేయాలనుకున్నాడో ఆయన చేసిన విమర్శలే అతనికి, అతను బలపరిచే అభ్యర్థికి శాపంగా మారాయి. కాంగ్రెస్ నుండి పోటీపడిన ప్రవీణ్ రెడ్డి అన్యోన్యంగా కనుమరుగయ్యారు. ఈ పరిస్థితులను గమనించిన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల, డిసిసి అధ్యక్షులు, ఆగమేఘాల మీద తమ వర్గానికి చెందిన 250 మంది చైర్మన్ లను క్యాంపుకు తరలించారు. కర్నాటి జయశ్రీ, శీలం వెంకట నరసింహారెడ్డి, లక్ష్మి నరసింహారెడ్డి లు కాంగ్రెస్ అభ్యర్థులుగా విజయం సాధించుకుంటున్నారు. గెలుపు బాటలో ఉన్న వారందరూ కాంగ్రెస్ కండువాలు కప్పుకొని విజయాన్ని సాధించ బోతు న్నారు. తదనంతరం నిరాధార, విపరీత ఆరోపణలు చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కు భవిష్యత్తులో క్షమాపణ చెపుతారా అన్న ప్రశ్న ఉత్పన్నమౌతుంది. ఎమ్మెల్యే వ్యవహార శైలిపై అధిష్టానానికి ఇప్పటికే ఫిర్యాదులు పదుల సంఖ్యలో చేరాయి, మీడియా సమావేశం ఫుటేజ్ ను కూడా అధిష్టానం తెప్పించుకున్నదన్న సమాచారం. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి, మండల అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, సీనియర్ నాయకులు దతప్ప గూడెం యాదగిరి రెడ్డి, గుండాల మోత్కూర్ తుంగతుర్తి నుండి వచ్చిన కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, సీనియర్ నాయకులు దతప్ప గూడెం యాదగిరి రెడ్డి, గుండాల మోత్కూర్ తుంగతుర్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో డిస్టిక్ 320జి జిల్లా గవర్నర్ లయన్ సింహరాజు కోదండ రాములు ప్రత్యేక చొరవతో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వరద ముంపుకు గురైన ఆదిలాబాద్ పట్టణంలోని 25 నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 6000 విలువ చేసే నిత్యవసర వస్తువుల కిట్లను పంపిణీ చేశారు. శుక్రవారం అదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎల్సిఐఎఫ్ కో ఆర్డినేటర్, ప్రోగ్రాం ప్రిసైడింగ్ అధికారి లయన్ డాక్టర్ ఉదారి చంద్ర మోహన్ గౌడ్ అధ్యక్షతన బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా కోదండరాములు హాజరై, లయన్స్ ఇంటర్నేషనల్ 320 G చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రథమ ఉప గవర్నర్ లయన్ మోరభద్రేశం, జిల్లా క్యాబినెట్ కార్యదర్శి సింగిరెడ్డి వాసుదేవ రెడ్డి, జిల్లా క్యాబినెట్ కోశాధికారి గాలిపల్లి వెంకట్, జిల్లా గ్యాటు టీం సభ్యులు ఇనుగుర్తి రమేష్, పిఎస్టీ పోరం గొండి వెంకట రమణ , రీజియన్ చైర్మన్ కొత్త సురేందర్ , రాజేంద్రప్రసాద్ , జోనల్ చైర్ పర్సన్ భీమా మల్లేష్ , వెంకటేశ్వర్లు , బాలాజీ ,రమేష్ , క్లబ్ అధ్యక్షుడు కారుమూరి చంద్రమౌళి , ఉదయ్ కిరణ్ , సుగుణాకర్ రెడ్డి , పోటు సుధాకర్ రెడ్డి, రామస్వామి , దేగ బాపు , రామ్ చందర్ లు పాల్గొన్నారు

## పోరాట స్ఫూర్తిని చాటిన వీరవనిత ఐలమ్మ

టైమ్స్ ఆఫ్ వార్త - ఇబ్రహీంపట్నం ప్రతినిధి



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక, వీరవనిత లిలిచాకలి ఐలమ్మలిలి 130వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్, మాజీ కౌన్సిలర్ లిలికొత్త కుర్మ మంగమ్మ శివకుమార్‌లిలి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించారు. ఈ సందర్భంగా మంగమ్మ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ లాంటి పోరాట స్ఫూర్తి ప్రతి మహిళలో ఉండాలి. నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కొని, అడ్డుకునే ధైర్యం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాడుగుల జంగయ్యలిలి, బంగారు బాబు, నాయకులు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు గ్రామపంచాయతీలలో చేయూత పింఛన్ల పంపిణీ

### జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని బొక్కలగుట్ట, పులిమడుగు గ్రామపంచాయతీల పింఛను లబ్ధిదారులకు తపాలా శాఖ సమన్వయంతో ఆయా గ్రామపంచాయతీల పంచాయతీ కార్యాలయాలలో చేయూత పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా ప్రాజెక్టు అధికారి (పింఛన్లు) డి అన్నాజీ, టిజి ఆన్లైన్ సమన్వయకర్త నరేష్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సహదేవరావు లు ఆయా గ్రామపంచాయతీ పరిధిలోని పంచాయతీ కార్యాలయాలలో శుక్రవారం చేయూత పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గతంలో లబ్ధిదారులు ప్రయాణ ఖర్చులు భరించుకొని తిమ్మాపూర్ గ్రామపంచాయతీకి వెళ్లి పింఛను తీసుకునేవారని, సమస్యను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా గ్రామపంచాయతీల పరిధిలోని పంచాయతీ కార్యాలయాలలో లబ్ధిదారులకు పింఛను అందించడం జరుగుతుందని తెలిపారు.

## జాతీయ స్థాయి అవార్డు సాధించిన జిల్లా కలెక్టర్‌ను సన్మానించిన అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జల్ సంచయ్ జన్ భగీదారి అవార్డుకు మంచిర్యాల జిల్లా ఎంపిక కావడంలో విశేష కృషి చేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి మొక్కను అందజేశారు. జిల్లాలో పూర్తి అయిన 84 వేల 549 పనులను కేంద్ర బృందం తనిఖీ చేసిన అనంతరం జిల్లాలో భూగర్భ జలాల అభివృద్ధికై కృషి చేసినందుకుగాను జిల్లాను అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి అవార్డు జిల్లాకు రావడానికి కృషి చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పిఎంకెఎస్ పై సిబ్బంది పాత్ర చాలా ఉందని, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఎపిఓలు, ఈసిలు, టిఎలు, సిఓలు, ఎఫ్ఏ లు పాల్గొన్నారు.

## అడ్వాన్సుడ్ టెక్నాలజీ కేంద్రాలతో అధునాతన సాంకేతిక వృత్తి విద్య

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి/మందమర్రి:-

ప్రభుత్వం అడ్వాన్సుడ్ టెక్నాలజీ కేంద్రాలతో నిరుద్యోగ యువతకు అధునాతన సాంకేతిక విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని మంచిర్యాల, నస్పూర్, మందమర్రి ప్రాంతాలలో ఏర్పాటు చేసిన అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను సందర్శించి పనుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 27న అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. నిరుద్యోగ యువతకు నూతన పరికరాల ద్వారా అధునాతన సాంకేతిక విద్యను అందించే విధంగా ప్రభుత్వం ఏటిసి లను ఏర్పాటు చేసిందన్నారు. యువత ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వృత్తి విద్యలో నైపుణ్యత సాధించి, స్వయం ఉపాధి పొందాలని తెలిపారు. అనంతరం మందమర్రి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి, మండల పరిధిలో కొనసాగుతున్న పనుల పురోగతి వివరాలను పరిశీలించారు. మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజా సంక్షేమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా ఇతర కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

TIMES OF VARTHA (27-09-2025)mA_times of varha main (13-2).qxd 9/27/2025 6:45 AM Page 10





# ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు తప్పవు

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి. రామారావు

హైదరాబాద్
యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి. రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలో చనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడు తూ, మందిర్-మసీద్, ఎవరు ఏం తింటున్నారు.. ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయం సాధించారని ఆరోపించారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను మోడీ గాలికొదిలేశారన్నారు. చైనా, జపాన్, అమెరికా వంటి పశ్చిమ దేశాలతో పోటీ-పడి వారిని అధిగమించే ప్రయత్నం చేయాలే తప్ప, మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువత, రాజకీయాల్లోకి కూడా రావాలని కెటిఆర్ చెప్పారు. రాజకీయాలు యువత భవిష్యత్తును నిర్ణయిస్తున్నప్పుడు, యువత ఎందుకు రాజకీయాలను నిర్ణయించలేరు.. అని యువతకు పిలుపునిచ్చారు. ప్రపంచం అంతా ముసలితనంలో ఉంటే భారతదేశం మాత్రం యవరక్తంతో ఉరకలెత్తుతోందని అన్నారు. ఈ యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1985లో చైనా, భారత ఆర్థిక వ్యవస్థలు దాదాపు



సమానంగా ఉండేవని, అప్పుడు చైనా తలసరి ఆదాయం 300 డాలర్లు అయితే మనది 500 డాలర్లు అని పేర్కొన్నారు. కానీ, 40 ఏళ్ల తర్వాత చూస్తే, ఇండియా ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్లకే పరిమితం అయితే, చైనా 20 ట్రిలియన్ డాలర్లకు ఎదిగిందని వివరించారు. ఇప్పుడు చైనా తలసరి ఆదాయం 13,000 డాలర్లు అయితే మనది కేవలం 2,700 డాలర్లే అని పేర్కొన్నారు. చైనా మనల్ని ఎలా దాటిపోయిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని కోరారు. అమెరికా, యూరప్‌లతో చైనా పోటీపడితే, మనం మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చుకుని మురిసిపోతున్నామని అన్నారు. అణుబాంబు దాడితో సర్వనాశనమైన జపాన్, కేవలం 23 ఏళ్లలోనే విధ్వంసం నుంచి వికాసం వైపు పయనించిందని గుర్తుచేశారు. 1945లో హీరోషిమా, నాగసాకిలపై అణుదాడి జరిగి లక్షలాది మంది చనిపోయినా జపాన్ కుంగిపోలేదన్నారు. ఎన్నో భౌగోళిక అననుకూలతలు ఉన్నా, ప్రకృతి వైపరీత్యాలు ముంచెత్తినా వాటన్నింటిని తట్టుకుని అద్భుత ఆవిష్కరణలు, పారిశ్రామికీకరణతో నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జపాన్ ఎదిగిందని పేర్కొన్నారు. జపాన్ సాధించినప్పుడు భారతదేశం ఎందుకు సాధించలేకపోయిందో ప్రతీ ఒక్కరు ఆలోచించాలని కోరారు. గత పదేళ్లలో తెలంగాణ సాధించిన ప్రగతిని కెటిఆర్ సోదాహరణలతో వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉందని, ప్రపంచంలోనే అమెజాన్‌కు అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని, కేవలం 10 సంవత్సరాల్లోనే తెలంగాణ ఇన్ని చేయగలిగినప్పుడు, మిగతా భారతదేశం ఎందుకు చేయలేకపోయిందని నిలదీశారు.

## కొత్త వీసా నిబంధనలతో ఇబ్బందులే

### అయినా అధ్యయనం చేస్తున్నాం: విదేశాంగశాఖ




న్యూఢిల్లీ, : హెచ్-1బీ వీసాకు సంబంధించి అమెరికా కొత్త నిబంధనలపై భారత్ స్పందించింది. ఇది ఇరు దేశాల్లో సంస్థలను ప్రభావితం చేయడంతోపాటు- ఎన్నో కుటుంబాలకు ఇబ్బందికర అంశమని పేర్కొంది. కొత్త వీసా నిబంధనలతో తలెత్తే ఇబ్బందిని అమెరికా గుర్తిస్తుందని భారత్ ఆశాభావం వ్యక్తం చేసింది.వీటి పరిణామాలను సంబంధిత భారత సంస్థలు సహా భాగస్వామ్య పక్షాలన్నీ అధ్యయనం చేస్తున్నాయని తెలిపింది. ఇప్పటికే ప్రాథమిక విశ్లేషణల ఆధారంగా కొన్ని ఊహాగానాలపై స్పష్టతనిచ్చే ప్రయత్నం చేశాయని భారత విదేశాంగశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఆవిష్కరణలు, సృజనాత్మకత వంటి అంశాల్లో రెండు దేశాల్లోని సంస్థలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని భారత్ పేర్కొంది. నిపుణుల రాకపోకల వల్ల సాంకేతిక, ఆవిష్కరణలు, పోటీతత్వం, ఆర్థిక వృద్ధితోపాటు- సంపద సృష్టితో ఇరు దేశాలు పరస్పర లబ్ధి పొందాయని తెలిపింది. అయితే, ప్రస్తుతం అమెరికా నిర్ణయంతో ఎన్నో కుటుంబాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఇరుదేశాల ప్రజలతో ముడిపడిన అంశంపై జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని, సున్నిత అంశాలపై విధాన నిర్ణేతలు ఆచితూచి అడుగులు వేయాలని సూచించింది.

## గవర్నర్ బతుకమ్మ శుభాకాంక్షలు

హైదరాబాద్ బతుకమ్మ పండగ నేపథ్యంలో ఆడబిడ్డ లందరికీ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ శుభాకాంక్షలు తెలిపారు. గౌరీమాత అందరికీ ఆయుష్షు, ఆరోగ్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. కష్టాల నుంచి రక్షించి రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని బతుక మ్మను భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ప్రార్థించారు. ప్రజలకు పూల పండగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అస్తిత్వం, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ ప్రతీకగా నిలిచిందన్నారు. ప్రపంచ సంస్కృతీ, సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటుతోందని చెప్పారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని గుర్తుచేసుకున్నారు.

## సైబర్ మోసంలో విశ్రాంత వైద్యుడు

బాపట్ల : బాపట్ల జిల్లా చీరాల పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీ మోసం జరిగింది. విశ్రాంత వైద్యుడి నుంచి సైబర్ నేరగాళ్లు రూ.1.10 కోట్లు- కాజేసిన ఘటన కలకలం రేపింది. చీరాలకు చెందిన ఓ విశ్రాంత వైద్యుడికి ఫోన్ చేసిన సైబర్ కేటుగాళ్లు.. మనీలా ండరింగ్‌కు పాల్పడ్డావంటూ బెదిరించారు. డబ్బులు పంపిస్తే తిరిగి ఖాతాలో జమచేస్తామని చెప్పారు. నిజమేనని నమ్మిన విశ్రాంత వైద్యుడు.. పలు దఫాలుగా రూ.1.10 కోట్లు- పంపించాడు. ఆ తర్వాత నగదు తన ఖాతాలో జమకాకపోవడం, ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ రావడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు చీరాల ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు- ఒకటో పట్టణ సీఐ సుబ్బారావు తెలిపారు.

## విద్యావైద్య రంగాలను నిర్లక్ష్యం

### జగన్ పాలనపై మండిపడ్డ మంత్రి సంధ్యారాణి

అమరావతి: వైకాపా హయాంలో 17 మెడికల్ కాలేజీలు తెచ్చినట్లు జగన్ చెప్పిన మాటలు పచ్చి అబద్ధమని మంత్రి సంధ్యారాణి విమర్శించారు. ఐదేళ్లకాలంలో విద్యవైద్యరంగాలను పూర్తగా నిరల్క్ష్యం చేశారని మండిపడ్డారు. ఆయన హయాంలో రాష్ట్ర ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు కాలేదని చెప్పారు. రూ.1,451 కోట్లు- పూర్తిగా కేంద్ర నిధులే అని.. రాష్ట్రం వాటా సున్నా అని పేర్కొన్నారు. పులివెందుల సహా పలు కాలేజీలకు ఎన్ఎంసీ అనుమతుల రద్దుకు జగన్ వైఫల్యమే కారణమన్నారు. తెదేపా పాలనలో మొత్తం 28 మెడికల్ కళాశాలలు స్థాపించాం. మా పార్టీ హయంలోనే నిమ్స్, స్విమ్స్, ఎయిమ్స్, జినోమ్ వ్యాలీ, మెడ్-టె-క్ సిటీ- వంటి సూపర్ స్పెషాలిటీ- సంస్థలు ఏర్పాటు- చేశాం. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ, ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా సీఎం చంద్రబాబు సంకల్పం. పీపీపీ మోడల్‌లో అధునాతన వైద్య సదుపాయాలు కల్పిస్తామని సంధ్యారాణి అన్నారు.

## రైలు ఢీకొని పట్టాలపై నడుస్తున్న ఇద్దరు మృతి

హైదరాబాద్
పట్టాలపై నడుచుకుంటూ వెళ్తున్న ముగ్గురు యువకులను రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషాదకర సంఘటన హైదరాబాద్ సిటిలోని బొల్లారం రైల్వే స్టేషన్ సమీపంలో చోటు-చేసుకుంది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారిని కార్ఖానా, మచ్చ బొల్లారం వాసులుగా గుర్తించారు. గాయపడిన మరో యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి పరిస్థితి విషమంగా ఉన్నట్లు- తెలుస్తోంది.

## చెత్త నిర్మూలన లక్ష్యం కావాలి : డివిబి స్వామి

ఒంగోలు: పల్లె సీమల్లో పచ్చదనం పెంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. ప్రజలు స్వచ్ఛతకు ముందుకు రావాలని అన్నారు. ప్రజల సహకా రంతోనే ఇది సాధ్యమని అన్నారు. ప్రకాశం జిల్లా టంగుటూరులో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగన్ చెత్త పన్ను వేసి ప్రజలను వేధిస్తే.. సీఎం చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టిస్తున్నారని తెలిపారు.

## దాడుల్లో అక్రమ మద్యం పట్టివేత

### దాదాపు 22లక్షల విలువైన 449 మద్యం బాటిళ్ల స్వాధీనం

హైదరాబాద్,
దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా మద్యం అక్రమ రవాణాపై ఎక్సైజ్ అధికారులు దాడులు ముమ్మరం చేశారు. దాడుల్లో దాదాపు 22లక్షల విలువ చేసే మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేక తనిఖీల్లో రంగారెడ్డి, హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో పెద్దఎత్తున నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ స్వాధీనం చేసుకున్నారు. దాదాపు



585 బాటిళ్లు స్వాధీనం చేసుకోగా, వాటి విలువ సుమారు రూ.21.80 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ఆధ్వర్యంలో పహాడీషరీఫ్ వద్ద వాహనాల తనిఖీల్లో గోవా, ఢిల్లీ, హరియాణా నుంచి మద్యం తీసుకువస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒక్కొక్కరు 10 నుంచి 15 బాటిళ్లను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు- గుర్తించారు. ఈ తనిఖీలో 449 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ డీటీఎఫ్ అధికారులు ధూల్‌పేట్‌లోని ఓ ఇంటిపై దాడి చేసి 72 సీసాలు పట్టు-కున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో తనిఖీలు జరిపి 47 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. నాంపల్లి పిస్తా హౌజ్ ప్రాంతంలో దాడి చేసి 136 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.6.80 లక్షలు ఉన్నట్లు- అధికారులు తెలిపారు. అక్రమ రవాణా వల్ల తెలంగాణ ఎక్సైజ్ ఆదాయానికి నష్టం వాటిల్లుతుందని, దసరా వరకు ప్రత్యేక దాడులు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.

## భారీ వర్షాలతో నలుగురు మృత్యువాత

- నాలుగు కుటుంబాలకు మంత్రి పరామర్శ
- ఒక్కో కుటుంబానికి 4లక్షల పరిహారం అందచేత

రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నలుగురు మృత్యువాత పడిన కుటుంబాలను రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. ప్రభుత్వం తరఫున ఒక్కో కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చెక్కులను మంత్రి అందజేశారు. వ్యక్తిగతంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున నాలుగు కుటుంబాలకు మంత్రి రూ.4 లక్షలు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్‌తో కలిసి మంత్రి పరామర్శించారు. శుక్రవారం రాత్రి వరదనీటిలో కొట్టు-కుపోయి షేక్ ముని, ఇలియాస్, గణేష్ అనే వ్యక్తులు మృతి చెందారు. నిన్న రాత్రి గల్లంతైన బాలిక యామిని మృతదేహాన్ని ఇవాళ ఉదయం గుర్తించారు. సంఘటనా స్థలం నుంచి రెండు కిలోమీటర్ల దూరంలోని మాండవ్య నదిలో ఉన్న మురుగు కాలువలో బాలిక మృతదేహం లభ్యమైంది. నాలుగు మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులను మంత్రి ఓదార్చి ధైర్యం చెప్పారు. రాయచోటిలో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు, వరదలు రావడంతోనే



ప్రమాదాలు చోటు-చేసుకున్నాయని మంత్రి తెలిపారు. మురుగు కాలువల్లో కొట్టు-కుపోయి నలుగురు మృతి చెందడం కలచివేసిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గత 30 ఏళ్లలో రాయచోటిలో ఇంతటి భారీ వర్షం ఎన్నడూ చూడలేదన్నారు.

## వర్ధన్నపేటలో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు



వర్ధన్నపేట,సెప్టెంబర్26,టైమ్స్ఆఫ్ వార్త:
చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను వర్ధన్నపేటలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సెప్టెంబర్ 26 చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకల్లో వరంగల్ జిల్లా రజక వృత్తి దారుల సమైక్య జిల్లా కార్యదర్శి ఆరేల్లి ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడుతూ... ప్రభుత్వం ఐలమ్మ పొలం లో అమర్ధన్ నిర్మించాలి. ప్రభుత్వ అధికారులే పాఠ్య పుస్తకాల లో చాకలి ఐలమ్మ పోరాటాన్ని గురించి ముద్రించాలి. అర్హులైన రజకుల కు వారి ఉద్యోగాలను వారికి కేటాయించాలి. వీరనారి ఐలమ్మ 15 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర ఆమెది. 25 వేల మంది జైలు జీవితం అనుభవించారు. 5 వేలకు పైగా తమ ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి జాగిర్ దారికి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ఆమె పోరాడారనీ ప్రభాకర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు బొడ్డుపెల్లి సాయిలు, సీనియర్ నాయకుడు లొంక ఐలయ్య, మండల అధ్యక్షుడు ఆరెల్లి వెంకటయ్య, ఎర్రం యాకయ్య, గుడికందుల రాజు, ఆరేళ్ళి సోమయ్య, నేరెల్లి యాకయ్య, వరంగంటి ఉప్పలయ్య, కొండేటి మహేందర్, అరెల్లి కుమార్, ఎర్రం చంద్రమౌళి, పెండ్యాల బిక్షపతి, బొజ్జ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బీసీలకు న్యాయం..

### వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు, అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుల్ల యాకాంతం

వర్ధన్నపేట,సెప్టెంబర్26,టైమ్స్ఆఫ్ వార్త:
స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం జీవో 09 విడుదల చేసింది. బీసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు, అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుల్ల యాకాంతం హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే రాష్ట్రంలో అమలులో ఉన్న పంచాయతీరాజ్




చట్టం-2018ను సవరించి, ఆర్డినెన్స్‌ను తేవడం ద్వారా ఈ రిజర్వేషన్లను వర్తింపజేయడానికి మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని అన్నివర్గాలు హర్షిస్తున్నాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లతో స్థానికసంస్థల ఎన్నికలకు వెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బీసీలకు పదవులు దక్కుతాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## చెంచు రైతులకు పట్టాలు మంజూరు చేయండి : సీతక్క

హైదరాబాద్
భూ పంపిణీలో భాగంగా గత ప్రభుత్వాలు పేద చెం చు రైతులకు పంచిన భూములపై పట్టాలు మంజూరు చేయాలని పం చాయ తీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధి కారులను ఆదేశిం చారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ కు చెందిన చెంచు రైతులు శనివారం ప్రజా భవన్ భవన్‌లో మంత్రి సీతక్కను కలిసి తమ ఆవేదన తెలియజేశారు. 27 మంది రైతులకు 1988లో కడ్తాల్ మండలంలోని అనుమాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో 54 ఎకరాలను అప్పటి ప్రభుత్వం కేటాయించిందని మంత్రి దృష్టికి తెచ్చారు. అయితే ధరణి వల్ల ఆ భూములపై తాము పట్టాలు కోల్పోయామని ఆవేదన వెలిబుచ్చిన చెంచు రైతులు 30 ఏళ్లుగా సేద్యం చేసుకుంటు-న్న భూములపై తమకు పట్టాలు ఇప్పించాలని మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి స్పందించిన మంత్రి వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి ఫోన్ చేసి న్యాయం చేయాలని ఆదేశించారు.

## మహాలక్ష్మి అవతారంలో అమ్మవారి దర్శనం

వర్ధన్నపేట,సెప్టెంబర్26,టైమ్స్ఆఫ్ వార్త:
వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఐదవ రోజు అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మహాలక్ష్మి అవతారాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేటకు చెందిన ఉత్తలూరి కృష్ణవేణి రూ.10 వేలతో అమ్మవారిక్ ధనలక్ష్మి అలంకారం చేయించారు. వంగాల ప్రతిభ జితేందర్ రెడ్డి దంపతులు మహాలక్ష్మికి సహస్ర నామార్చనతో విశేష పుష్పార్చన జరిపించారు. వేద పండితులు కలకోట గోపాలచారి ఆధ్వర్యంలో అర్చకులు రామాచారి, శ్రవణ్ కుమార్, ప్రశాంత్, సాయి తేజలు పుష్పార్చనను శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం దాతలకు మహాదాశీర్వచనం చేసి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. సాయంత్రం వందలమంది మహిళలు అమ్మవారికి కుంకుమార్చన చేసి లలిత సహస్ర నామ పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు రాజు, నిఖిల్, రంజన్ కుమార్, సతీష్ కుమార్, బ్రహ్మం, సంతోష్, కృష్ణం రాజు, ప్రేమ్, రజనీకార్, శ్రవణ్, కృష్ణ, కిషోర్, శరత్, అఖిల్, శ్యామ్, భక్తులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066